ప్రజాశక్తి

శనివారం 19 అక్టోబర్ 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

కొత్త పాలసీపై కోటి ఆశలు

- గతానికి భిన్నంగా పారిశ్రామిక విధానం ఉండాలని పలువురి ఆకాంక్ష
- 23న కేబినెట్ ఆమోద ముద్ర నేపథ్యంలో.. విశాఖ ఎపిఐఐసి భూములపై ప్రభుత్వం ఆరా
- ఇప్పటికైనా పరిశ్రమలకు రూ.100 కోట్ల ఇన్సెంటివ్ బకాయి దక్కేనా ?

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టబోయే పారిశ్రామిక విధానం గతం కన్నా కాస్తయినా భిన్నంగా ఉండాలన్న ఆకాంక్షతో విశాఖ పారిశ్రామికవేత్తలు ఆరాటపడుతున్నారు. విశాఖ అంటేనే పరిశ్రమలకు పెట్టింది పేరు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు అనుసంధానంగా ఇండస్ట్రియల్ జోన్, పారిశ్రామిక ఎస్టేట్‌లు కొలువై ఉన్న సంగతి తెలిసిందే. అయితే, కేంద్రంలో బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చాక విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేందుకు లేదా ప్రైవేటీకరణ చేసేందుకు నిర్ణయించడంతో కొత్త పరిశ్రమలపై నీలినీడలు అలముకుంటూ వస్తున్నాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ సంగతిని రాష్ట్ర ప్రభుత్వం తేల్చుకోకుండానే కొత్త పాలసీకి సిద్ధమైపోవడం సర్వత్రా చర్చసాగుతోంది. ఈ నెల 23న జరుగనున్న కేబినెట్ సమావేశంలో సమగ్రంగా ఒక పత్రంలో 2024-29 సంవత్సరాలకు సంబంధించిన పారిశ్రామిక అంశాలన్నిటినీ వెల్లడించనున్న నేపథ్యంలో విశాఖలో ఎపిఐఐసి వద్దగల భూములు, గతంలో కేటాయింపులకు సంబంధించిన వివరాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఆరా తీసినట్లు తెలుస్తోంది. భూ సేకరణకు ఆటంకంగా ఉన్న అంశాలపైనా ప్రభుత్వం దృష్టిసారించింది. త్వరలో టిసిఎస్ విశాఖలో కార్యకలాపాలు ప్రారంభించ నున్నట్లు ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి మొదలుకొని మంత్రి లోకేష్ సహా ఇతర పెద్దలంతా పదేపదే చెబుతున్న సంగతి తెలిసిందే.

పెట్టుబడులకు ద్వారాలు

పెట్టుబడులకు పూర్తి మద్దతు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించుకున్న నేపథ్యంలో పారిశ్రామిక నగరిలో ఐటి, వస్త్రోత్పత్తి రంగ పరిశ్రమల ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఇక గతంలోకి వెళ్తే.. అదానీ డేటా సెంటర్ విశాఖకు వస్తుందంటూ ఊరించిన జగన్ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. చంద్రబాబు సర్కారు ఈ అంశంపైనేగాకుండా లూలూ ప్రాజెక్టు, అదానీ డేటా సెంటర్, టిసిఎస్ పట్ల శ్రద్ధ చూపడంతో నిరుద్యోగ యువత అంతా ఆశగా ఎదురు చూడడం కనిపిస్తోంది. ఐటి సంస్థలకు సంబంధించి చూస్తే గతం నుంచీ విశాఖ ఎంఎస్ఎంఇ, సాఫ్ట్‌వేర్ సంస్థలకు మిగతా 2లో..

వార్తలు 8లో..

మల్కాపురం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నాలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

విద్యుత్ భారాలపై సిపిఎం భగ్గు

ఇంధన సర్దుబాటు, ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని ఆందోళనలు

విద్యుత్ ఛార్జీలపై సిపిఎం భగ్గుమంది. ఇంధన సర్దుబాటు, ట్రూ అప్ ఛార్జీలను తక్షణం రద్దు చేయాలనంటూ శుక్రవారం విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో పలుచోట్ల ఆందోళనలకు దిగింది. ఆ పార్టీ కార్యకర్తలు, ప్రజలు విద్యుత్ సబ్ స్టేషన్లు, కార్యాలయాల వద్ద ప్రభుత్వ విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

అచ్యుతాపురంలో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ఆర్‌టిసి ఆర్ఎంగా అప్పలనాయుడు బాధ్యతల స్వీకరణ

వార్త 2లో..

జాతీయ స్థాయిలో బాల్యం విద్యార్థినులకు అవార్డులు

వార్త 2లో..

డిజిటల్ మార్కెటింగ్ విధానాలతో ప్రయోజనాలు

వార్త 2లో..

రెడ్ బుక్ పేరు చెబితే జగన్‌కు భయం

- కేలండర్ ప్రకారమే సూపర్ - 6 పథకాల అమలు
- విశాఖపట్నంలో రీజనల్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు
- మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి - లీగల్ రిపోర్టర్, విశాఖ కలెక్టరేట్ : రెడ్ బుక్ పేరు చెబితే మాజీ సిఎం జగన్ భయపడుతున్నారని రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఏ అధికారులు, వైసిపి నాయకులు చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను ఇబ్బంది పెట్టారో వారిపై తప్పక చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విశాఖ కోర్టుకు ఓ కేసు నిమిత్తం హాజరైన ఆయన కాసేపు మీడియాతో మాట్లాడారు. వైసిపి హయాంలో అధికార దుర్వినియోగం జరిగిందన్నారు. ప్రజల జీవన స్థితిగతులను మార్చడానికి టిడిపి కూటమి ప్రభుత్వం అధికారాన్ని వినియోగించ నుందన్నారు. తప్పుడు వార్తల పరంపర కొనసాగిస్తే ఎవరినీ వదిలిపెట్టబోమన్నారు. ఫేక్ ప్రచారాన్ని సహించేది లేదన్నారు.

మాట్లాడుతున్న లోకేష్

కేలండర్ ప్రకారమే సూపర్ - 6 పథకాల అమలు ఉంటుందని తెలిపారు. జగన్ మాదిరి కల్లబొల్లి కబుర్లు చెప్పబోమన్నారు. మద్యాన్ని ఎంఆర్‌పి ధరలకు అమ్మాల్సిందేనన్నారు. విశాఖలో రీజనల్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డుకు చర్యలు మిగతా 2లో..

జివిఎంసి స్థాయీ సంఘంలో.. పలు అభివృద్ధి పనులకు ఆమోదం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నగరంలో జివిఎంసి పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయీ సంఘం ఆమోదం తెలిపిందని స్థాయీ సంఘం ఛైర్‌పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని స్థాయీ సంఘ సమావేశ మందిరంలో అందరి స్థాయీ సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం ఆమె మాట్లాడుతూ స్థాయీ సంఘం సమావేశంలో 85 అంశాలను పొందుపరచగా, వాటిని స్థాయీ సంఘం సభ్యులు చర్చించిన పిదప 8 అంశాలను వాయిదా వేశామన్నారు. 1, 2 అంశాలకు సంబంధించి గతంలో స్థాయీ సంఘం వాయిదా వేసినందున వాటిని కౌన్సిల్ సమావేశంలో తిరిగి పొందుపరిచేందుకు, 3వ అంశం గతంలో స్థాయీ సంఘం ఆమోదం పొందినందున ఉపసంహరించినట్టు వెల్లడించారు. 74 అంశాలు ఆమోదం పొందాయన్నారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి సుమారు రూ.6.04 కోట్లు, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి సుమారు రూ.2.45 కోట్లు అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారన్నారు.

నేటి సమాజానికి

అభ్యుదయ సామాజిక చిత్రాలు అవసరం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నేటి సమాజానికి అభ్యుదయ సామాజిక బాధ్యతగల చిత్రాలు అవసరమని, అటువంటి చిత్రాలు నిర్మించే వారు ఉండడం గొప్ప విషయమని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ అన్నారు. అల్లూరి సీతా రామరాజు విజ్ఞాన కేంద్రం సహకారంతో వైజాగ్ షార్ట్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ నిర్వహించిన నేషనల్ లెవెల్ ఫిలిం ఫెస్టివల్‌లో రాష్ట్రం నలుమూలల నుంచి అనేక మంది షార్ట్ ఫిలిం కళాకారులు నిర్మించిన 15కు పైగా లఘు చిత్రాలను శుక్రవారం ప్రదర్శించారు. ప్రదర్శించిన చిత్రాలు అన్నింటినీ అజ శర్మ తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక అవసరాలను కోరే మరిన్ని చిత్రాలను కళాకారులు నిర్మించాలని ఆకాంక్షించారు. షార్ట్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆశ్రఫ్ మాట్లాడుతూ తాము ఊహించిన దాని కంటే ఎక్కువ షార్ట్ ఫిలిమ్స్ పోటీలకు రావడం హర్షించదగిన విషయమని చెప్పారు. వీటిలో ఉత్తమమైన 15 చిత్రాలను ఎంపిక చేశామ న్నారు.

అసోసియేషన్ కార్యదర్శి ఎం. ఎల్లాజీ మాట్లాడుతూ ఈ ఫిలిం ఫెస్టివల్‌కి రెండు నెలల క్రితం ప్రకటన ఇవ్వగా 40కి పైగా చిత్రాలు ప్రదర్శనకు వచ్చాయని, వాటిలో ఉత్తమమైన 15 చిత్రాలను ఎంపిక చేశామని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఉమామహేష్, ఇమ్మంది ఈశ్వరరావు, సంతోష్, దిలీప్, సురేష్ పాల్గొన్నారు.

లఘు చిత్రాన్ని తిలకిస్తున్న అజశర్మ తదితరులు

మొదటి పేజీ తరువాయి..

కొత్త పాలసీపై కోటి ఆశలు

రూ.100 కోట్ల మేర ఇన్సెంటివ్‌లు (పరిశ్రమలు పెట్టినందుకుగానూ ప్రభుత్వం ఇస్తానన్నవి) సాయం ఇంతవరకూ అందలేదు. దీన్ని ముందుగా కూటమి ప్రభుత్వం క్లియర్ చెయ్యాలన్న డిమాండ్ కూడా ఈ సంస్థల నుంచి వినిపిస్తోంది.

కొత్త పాలసీ ఎలా ఉండబోతుంది ?

2024-29 పారిశ్రామిక విధానం ఇప్పటి వరకూ వెల్లడైన పత్రాలను బట్టి చూస్తే గతంలో 2014 - 2019 మధ్య ఎలాంటి లెక్కలైతే పరిశ్రమలు, ఉపాధికి సంబంధించి సిఐఐ సమావేశాల సందర్భంగా ప్రకటించారో అవే కనిపిస్తున్నాయి. ఉదాహరణకు రూ.30 లక్షల కోట్లతో రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా 20 లక్షల మేరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం పాలసీలో పేర్కొనబోతుంది. ముఖ్యంగా మానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌ను రూ.83 వేల కోట్లతో అభివృద్ధి చేయడం, రూ.50 వేల కోట్లను తీసుకొచ్చి ఎంఎస్ఎంఇల యూనిట్ల స్థాపించడం తద్వారా 5 లక్షల ఉద్యోగాల కల్పించడం లక్ష్యంగా చంద్రబాబు ప్రభుత్వం ఇండస్ట్రియల్ పాలసీని తేనుంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం సాగుతోంది. ఐతే ఐటికి సంబంధించి ఎపి, విశాఖ సాఫ్ట్‌వేర్ సంస్థలు ఎదుర్కొనే ప్రధాన సమస్య ఒకటుంది. ఏదైనా ఒక ఐటి ప్రాడక్ట్‌ను ఒక సంస్థ అభివృద్ధి చేస్తే దాని సర్టిఫికేషన్ కోసం అహ్మదాబాద్, పూణె వెళ్లాల్సి వస్తోంది. విశాఖ ఐటి కేపిటల్ అంటూ ప్రభుత్వాలు ప్రకటిస్తున్నాయే తప్ప కేంద్రం నుంచి సాధించలేకపోతున్నాయని సాఫ్ట్‌వేర్ నిపుణులు ఆవేదన చెందుతున్నారు. గతం నుంచీ విశాఖ, తిరుపతిలో చెరో ఐటి రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు హామీలున్నాయి. వాటిని నెరవేర్చాలని పలువురు కోరుతున్నారు.

ప్రస్తుతం పాత పాలసీ అమలు :
జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆదిశేషు

కొత్త పాలసీ వచ్చే వరకూ పాత విధానం అమల్లో ఉంటుందని విశాఖపట్నం జిల్లా ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ ఆదిశేషు 'ప్రజాశక్తి'కి శుక్రవారం తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు రూ.50 లక్షల వరకూ ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పిఎంఇజిపి) కింద ప్రాజెక్టు ప్రస్తుతం నడుస్తుందన్నారు. త్వరలో లూలూ, టిసిఎస్ వస్తాయన్నారు. భూ సమస్యలను పరిష్కరించుకుని కొత్త పాలసీ వస్తే ముందుకెళ్లే దిశగా ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు.

రెడ్ బుక్ పేరు చెబితే జగన్‌కు భయం

తీసుకుంటామన్నారు. ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్‌లో భాగంగా సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇచ్చేలా యువ ఐఎఎస్ అధికారితో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేశామని, దీంతోపాటు రీజనల్ బోర్డులు కూడా ఏర్పాటుచేసి సులభతరంగా పరిశ్రమలకు అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. న్యాయపరమైన చిక్కులు తొలగించి నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. త్వరలో వాట్సాప్ ద్వారా బర్త్, డెత్ సర్టిఫికెట్లు ఇవ్వనున్నామన్నారు. రుషికొండపై ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. నవంబర్ - డిసెంబర్‌లో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెడతామని తెలిపారు.

లోకేష్ ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ

విశాఖ కలెక్టరేట్ : ఓ పత్రికపై వేసిన పరువు నష్టం కేసు విచారణలో భాగంగా శుక్రవారం విశాఖ వచ్చిన రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ స్థానిక టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. పలు సంఘాలు, వ్యక్తుల నుంచి ఆయనకు పెద్ద సంఖ్యలో వినతులు అందాయి. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

బర్మా కాందిశీకుల భూములను అన్యాక్రాంతం చేస్తున్న వారిపైనా, అందుకు మద్దతిస్తున్న వారిపైనా చర్యలు తీసుకుని, తమకు ఆయా భూముల్లో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని బర్మా ఆంధ్రా కాందిశీకుల కేంద్ర సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. బర్మా కాందిశీకులు, వారి సంతతి 7 వేల కుటుంబాలకుపైగా నాడు విశాఖకు తరలివచ్చాయని, తమకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు వ్యాపార రుణాలు, ఇళ్లు నిర్మించి ఇస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని కోరారు. 2013 ఆర్టీసీ రిక్రూట్మెంట్ డ్రైవర్లను రెగ్యులర్ చేయాలని కాంట్రాక్ట్ ఆర్టీసీ డ్రైవర్లు మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. విశాఖ రీజియన్‌లో 2013లో ఎంపికైన తమను 2022లో విధుల్లోకి తీసుకున్నారని, దీంతో సర్వీసు చాలా నష్టపోయామని, గత వైసిపి ప్రభుత్వంలో తమకు పిఆర్‌సి కూడా అమలు చేయలేదని కార్మికులు తెలిపారు. ఉద్యోగ భద్రత లేక ఆందోళన చెందుతున్నామని, పిఆర్‌సి వర్తింపజేయడంతో పాటు తమను క్రమబద్ధీకరించాలని కోరారు.

భీమునిపట్నంలో మొత్తం నగదు చెల్లించి తాము కొనుగోలు చేసిన 78 సెంట్ల భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా వైసిపి అండతో అక్కరమాని వెంకటరావు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, విచారించి తగిన న్యాయం చేయాలని నకేళ్ల సోమరాజు విజ్ఞప్తి చేశారు. గత వైసిపి పాలనలో చంద్రబాబు అరెస్ట్ వార్త విని తన భర్త గుండెపోటుతో మరణించాడని, దీంతో తమ కుటుంబానికి ఎలాంటి ఆధారమూ లేకుండా పోయిందని అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం కండపాలెంకు చెందిన ముచ్చకర్ల ధారాలక్ష్మి మంత్రి లోకేష్‌ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. వడ్డాది కెజిబివిలో ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అధికారులు చేసిన తప్పునకు న్యాయం కోసం పడిగాపులు కాస్తున్నానని విశాఖ రూరల్‌కు చెందిన కె.చిన్నారావు మంత్రిని కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. 2012లో వుడా అనుమతులు ఉన్న 200 గజాల స్థలాన్ని కొనుగోలు చేశానని, అయితే 1981లో సొసైటీకి దాఖలైన సదరు భూమిని 35 ఏళ్ల దర్వాత నిషేధిత జాబితాలో చేర్చారని, విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం వచ్చిన నగదును కుమార్తెల వివాహం కోసం అగ్రిగోల్డ్‌లో పొదుపు చేశానని, సంస్థ బోర్డు తిప్పేయడంతో రోడ్డున పడ్డామని శ్రీకాకుళానికి చెందిన గంగాడ కొర్లమ్మ మంత్రిని కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదుకోవాలని కోరారు.

ఆర్‌టిసి ఆర్ఎంగా అప్పలనాయుడు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆర్టీసీ జోన్ - 1 డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్‌గా పనిచేస్తున్న బి.అప్పలనాయుడు శుక్రవారం విశాఖపట్నం జిల్లా ప్రజా రవాణా అధికారి (రీజనల్ మేనేజర్)గా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకూ ఇక్కడ జిల్లా ప్రజా రవాణా అధికారిగా పనిచేసిన ఎ.అప్పలరాజు ఇంఛార్జి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్)గా విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి బదిలీ అయిన నేపథ్యంలో అప్పలనాయుడు అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో ఆర్టీసీ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు, ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సిబ్బందితో సత్సంబంధాలు నెరుపుతూ సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు.

అప్పలనాయుడు నేపథ్యమిదీ..

అప్పలనాయుడు ఆర్టీసీలో సుమారు 32 సంవత్సరాల అనుభవం కలిగి ఉన్నారు. గతంలో విశాఖపట్నం జిల్లాలోని సిటీ డిపోలలో మేనేజరుగా, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీరుగా, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజరుగా వివిధ హోదాల్లో పనిచేశారు. విశాఖపట్నం జిల్లా ట్రాఫిక్‌పై పూర్తి అవగాహన కలిగి ఉన్నారు. ఈ అనుభవంతో సంస్థ అభివృద్ధికి, ప్రయాణికుల రవాణా సేవల అభివృద్ధికి కృషి చేస్తారన్న ఆశాభావం ఉద్యోగుల్లో వ్యక్తమవుతోంది.

అభిజిత్ ఫెర్రో టెక్ లే ఆఫ్ ఎత్తివేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లోని అభిజిత్ ఫెర్రో టెక్ లే ఆఫ్‌ను ఎత్తివేసి కార్మికులకు న్యాయం చేయాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కంపెనీ ఏ విధమైన ముందస్తు సమాచారం లేకుండా అక్రమంగా లే ఆఫ్ ప్రకటించిందని తెలిపారు. దీంతో సుమారు వెయ్యి మంది కార్మికులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఎస్ఇజెడ్‌లలో ప్రభుత్వం వద్ద అనేక రాయితీలు పొంది. చవకగా భూములు కొట్టేసి కోట్లాది రూపాయల లాభాలు ఆర్జిస్తున్న యాజమాన్యాలు కార్మికులకు నష్టం చేసే విధంగా చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని అభిజిత్ యాజమాన్యంపై చర్యలు తీసుకుని కంపెనీని తెరిపించాలని కోరారు.

సినర్జీస్ కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలి

దువ్వాడ విఇపిజెడ్‌లోని సినర్జీస్ కంపెనీ కార్మికులకు బకాయి పడ్డ ఆరు నెలల జీతాలను తక్షణమే చెల్లించాలని కుమార్ డిమాండ్ చేశారు. మూడు రోజుల నుంచి అక్కడి కార్మికులు ఆందోళన చేస్తున్నారని గుర్తుచేశారు. కార్మికులకు అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ, లాభాలార్జిస్తున్న సినర్జీస్ యాజమాన్యం నెలలు తరబడి జీతాలు చెల్లించకపోతే కార్మికుల కుటుంబాలు ఏ విధంగా బతుకుతాయని ప్రశ్నించారు. కార్మికుల పోరాటానికి సిఐటియు పూర్తి సంఘీభావం తెలుపుతుందని పేర్కొన్నారు.

డిజిటల్ మార్కెటింగ్ విధానాలతో ప్రయోజనాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, ఇతర ఉత్పత్తిదారులు డిజిటల్ మార్కెటింగ్ విధానాలను అనుసరించాలని, మరిన్ని ప్రయోజనాలు పొందాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ సూచించారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ప్లాట్ ఫాంలో అందరూ చేరాలని చెప్పారు. ఈ కామర్స్ విధానాలకు పెద్దపీట వేస్తూ విక్రయదారులకు, కొనుగోలుదారులకు ఇది మంచి వేదికగా నిలుస్తుందన్నారు. జిల్లా పరిశ్రమలు, ఉత్పత్తుల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగ్ హాలులో జరిగింది. గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై ముందుగా కలెక్టర్ సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వచ్చే వారికి అన్ని విధాలుగా సహకరించాలని అధికారులను ఆదేశించారు. పిఎం విశ్వకర్మ పథకానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్ఫలితాలు సాధించాలని సూచించారు. భూ కేటాయింపులు, సేకరణకు సంబంధించిన సాంకేతిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. స్టాండ్ అప్ ఇండియాలో భాగంగా స్కిల్ ట్రైనింగ్ అందించాలని సూచించారు. ఆటోనగర్ పారిశ్రామికవాడలో ప్రస్తుత అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. సమావేశంలో భాగంగా పారిశ్రామికవేత్తలు కొన్ని అంశాలపై మాట్లాడారు. తమకు మరింత సహకారం కావాలని కోరారు.

జాతీయ స్థాయిలో బాల్యం విద్యార్థినులకు అవార్డులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి ఆధ్వర్యంలో నడుస్తున్న బాల్యం విద్యా కేంద్రాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు న్యూఢిల్లీ నుంచి 'చైల్డ్ డ్రీమ్ బూస్టర్ హబ్' సంస్థ నిర్వాహకులు చేపట్టిన లైవ్ కాంపిటీషన్‌లో అత్యుత్తమమైన ప్రతిభను కనబరిచి మూడు జాతీయ స్థాయి అవార్డులను పొందారు. వారిని శుక్రవారం విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి జివిఎంసి అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మతో కలిసి అభినందించారు. 18 రాష్ట్రాల్లోని 86 జిల్లాల నుంచి 543 మంది 3 నుంచి 5 సంవత్సరాల విద్యార్థులతో చేపట్టిన ఈ జాతీయ స్థాయి ఈ లైవ్ కాంపిటీషన్‌లో బాల్యం విద్యా కేంద్రాలకు చెందిన దత్తి తనుశ్రీ పద్యాలు, పాటల కేటగిరీలోనూ, కొల్లాబత్తుల సోనిక శ్లోక పఠనంలోనూ, కొడమంచిలి కాశ్విక పద్య పఠనం కేటగిరీలోనూ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎడ్యుకేషన్ విభాగం సూపరింటెండెంట్ చిన్నమ్మలు, బాల్యం అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

12 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ రైల్వే స్టేషన్‌లో 12.8 కిలోల గంజాయి పట్టుబడింది. ఆ వివరాలను జిఆర్‌పి ఇన్‌స్పెక్టర్ సిహెచ్.ధనంజయనాయుడు శుక్రవారం వెల్లడించారు. ధనుంజయనాయుడు, సబ్ ఇన్‌స్పెక్టర్ శాంతారాం, ఆర్‌పిఎఫ్ మహిళా ఎస్ఐ జూలీ కర్మాకర్ సిబ్బందితో కలిసి విశాఖపట్నం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోయిడాకు చెందిన అనూజ్ కుమార్, ఇందర్ బుషణ్ ఝా, మొహమ్మద్ సరేక్‌లు విశాఖపట్నం రైల్వే స్టేషన్ మీదుగా తమిళనాడుకు గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారు. వారి నుంచి రూ.64 వేలు విలువజేసే 12.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

జామియా మసీదు పునర్నిర్మాణం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పాత నగరంలో అతి ప్రాచీనమైన, ప్రసిద్ధి చెందిన చెంగళరావుపేటలోని జామియా మసీదు శిథిలావస్థకు చేరిందని, దీనిని పునర్నిర్మాణం చేయనున్నామని మసీదు పెద్దలు తెలిపారు. శుక్రవారం జామియా మసీద్ సంగ్ - ఎ - బునియాద్ (మసీదు పునర్నిర్మాణ పని) కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. మసీదు నిర్మాణానికి తన వంతు సహకారం ఉంటుందని ఆయన తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
1.A 400/2023 in A.S. 16/2023

Between:
Sri Vaziruddin Ahmed Siddiqui & 3 others ... Appellants/Petitioner
And:
Smt. Mayakuntla Uma Maheswara Rao and 16 others ... Respondents

NOTICE

To
9th Respondent
Nidigunda Venkateswara Rao
Father's name not known to the appellant
Residing at Chepaluppada,
Bheemunipatnam Mandal
Visakhapatnam District.

Please take notice that the above 1.A 400/2023 in A.S. 16/2023 is filed by the petitioner/Appellant for application in failing the appeal and the above matter stands posted to **14-11-2024** for your notice. If you have any objection you may attend either personally or through an Advocate before the above said court at about **10-30 A.M.** on the above mentioned date, failing which the matter will be decided exparte in your absence.

(By order of the Court)
LANKA VENKATESWARLU
Advocate, D.No.50-56-2/1,
17-Rajendranagar,
Visakhapatnam, Visakhapatnam
Dt: 18-10-24 Cell No. 97018 92893

IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
A.S. 16/2023

Between:
Sri Vaziruddin Ahmed Siddiqui & 3 others . . . Appellants/Plaintiffs
And:
Smt. Mayakuntla Uma Maheswara Rao and 16 others . . . Respondents/Defendants

NOTICE

To
9th Respondent:
Nidigunda Venkateswara Rao
Father's name not known to the appellant Residing at
Chepaluppada,
Bheemunipatnam Mandal
Visakhapatnam District.

Please take notice that the above A.S. 16/2023 is filed by the petitioner/Appellant for declaration and the above matter stands posted to **14-11-2024** for your notice. If you have any objection you may attend either personally or through an Advocate before the above said court at about **10-30 A.M**. on the above mentioned date, failing which the matter will be decided exparte in your absence.

(By order of the Court)
LANKA VENKATESWARLU
Advocate, D.No.50-56-2/1,
17-Rajendranagar,
Visakhapatnam, Visakhapatnam
Dt: 18-10-24 Cell No. 97018 92893

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 593/2023

Between:
State Bank of India, SME Centre
Visakhapatnam,
Rep. by its Manager . . . Plaintiff
And:
M/s. Niveditha Enterprises
& another ...Defendants

SUMMONS

To,
D-1: M/s. Niveditha Enterprises,
Rep. by its Prop:
Sri Yerra T A M Naveen Kumar,
Shop No.3, D.No.37-22-54/7/2,
Kalinga Nagar, Madhavadhara,
Visakhapatnam-530007.
D-2:Yerra T A M Naveen Kumar,
Proprietor of
M/s. Niveditha Enterprises,
D.No. 34-14-20, Manual Street,
Near St. Peters School,
Gnanapuram,
Visakhapatnam-530004

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **21-10-2024** for your appearance on that day at **10:30 A.M.,** you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte asper law.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI,
Advocate, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.164/2019 in I.A.786/2018 in O.S.541/2013

Between:
Korada Ammathalli ...Petitioner/Plaintiff
And:
P. Appala Naidu & 3 others ...Respondents/Defendants

NOTICE

To,
R-1: Pathivada Appala Naidu,
S/o. Late Narayana Naidu,
Hindu, aged 64 years,
R/at Akkayyapalem,
Visakhapatnam and Presently
R/at D.No.50-117-17/9/6,
Flat No.F2, Seethammadhara,
ASR Nagar,
Visakhapatnam-530013.

Please take notice that the above named plaintiff has instituted the above I.A.164/2019 against you and the matter stands posted to **01-11-2024** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **01-11-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
S.V. RAMANA,
Advocate, Visakhapatnam,
Cell: 8501057554.

ఎఐ, ఎంఎల్‌తో మెరుగైన ఉపాధి

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్) తదితర సాంకేతికతలతో భారీ వేతనాలతో కూడిన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎయు విసి ఆచార్య జి.శశిభూషణరావు అన్నారు. ఈ క్రమంలో ఎఐసిటి వైబ్రెంట్ ఎడ్వకసి ఫర్ అడ్వాన్స్‌మెంట్ అండ్ నర్చరింగ్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్(వాణి) సహకారంతో ఎయు ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో 'ఎఐ, ఎంఎల్, డిఎస్‌పై తెలుగులో చర్చావేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్షలాది నూతన ఉపాధి అవకాశాలను సృష్టించే శక్తి ఈ సాంకేతికతలకు ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని దేశ, విదేశీ నిపుణులతో ఎయు, అనుబంధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. .ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లలో ఎయు కేంద్రీయ విద్యా సంస్థ లైన ఐఐటిల కంటే మెరుగైన స్థానాన్ని సాధించిందన్నారు.2026నాటికి 75శాతానికి పైగా వీటి అనువర్తనాలు వినియోగంలోకి వస్తాయన్నారు.

సిఎస్ఇ విభాగం ఆచార్యులు ఆచార్య ఎం.శశి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి నూతన సాంకేతికతలను బోధించాల్సిన అవసరం ఉందన్నారు.ఐటి విభాగాధిపతి ఆచార్య కుంజం నాగేశ్వరరావు మాట్లాడుతూ టెక్నాలజీ అందరికీ చేరువ కావాలన్నారు. సిఎస్ఇ విభాగాధిపతి ఆచార్య కె.వెంకటరావు నిర్వాహకులను అభినందించారు. వేదిక సహ సమన్వయకర్త ఆచార్య ఎం.రాంజీ, అమెరికా నుంచి ఎఐ సాంకేతికత భవిష్యత్‌పై సునీల్ ఎస్ రంక, ఎయు ఇంక్యుబేషన్ సెంటర్ సిఇఒ రవి ఈశ్వరపు, న్యూరల్ నెట్ వర్క్స్‌పై విజయ్ మాట్లాడారు.

మురుగు కూపాలతో అవస్థలు

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని వేములవలస పంచాయతీలో ఎస్‌బిఐకి ఎదురుగా ఉన్న పరిసరాలన్నీ మురుగుకూపాలుగా మారిపోయాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. వేములవలస సర్వీస్ రోడ్డు నుంచి వెల్లంకి వెళ్లే రహదారి పక్కన స్టేట్‌బ్యాంకు, రిజిస్ట్రార్ ఆఫీస్, పెట్రోల్‌బంక్, తూనికల కాటా ఉన్నాయని, ప్రతిరోజూ వందల సంఖ్యలో ప్రజలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారన్నారు. ఈ ప్రాంతంలో వేబ్రిడ్జి ఉండడం వల్ల కాటా వేసేందుకు భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో వీటి తాకిడికి రోడ్డు కుంగిపోయి అధ్వానంగా మారడంతోపాటు రోడ్డు అంచుల్లో భారీ గోతులు ఏర్పడ్డాయి. ఈ గోతుల్లో వర్షపునీరు రోజుల తరబడి నిల్వ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతూ, మురికికూపాలుగామారి దోమలకు ఆవాసంగా మారిపోయాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. రోడ్డు అంచుల్లోని గోతులను చదునుచేసే దిక్కు లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొందని స్థానికులు అంటున్నారు. కాటాకు వచ్చే భారీ వాహనాల వల్లే ఇదంతా జరుగుతుందని తెలిసినా, దాని నిర్వాహకులు తమకు సంబంధం లేదంటూ వదిలించుకున్న పాపాన పోలేదు. ఇక పంచాయతీ అధికారులుగానీ, పాలకవర్గం గానీ వీటివైపు కన్నెత్తిచూడడంలేదు. ఫలితంగా ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, పాదచారులతోపాటు స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. వేములవలస పంచాయతీకి కోట్లతో ఆదాయం ఉన్నప్పటికీ, గోతులకు కారణం తాము కాదన్నట్లు వదిలించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని, రోడ్లలో గోతులు ఏర్పడానికి కారణమెవరో గుర్తించి, వారిపై తగు చర్యలు తీసుకోవడంతోపాటు గోతులు పూడ్చేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. నిత్యం జన సమూహం తిరిగే ప్రాంతాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు

వేములవలస సర్వీసు రోడ్డులో ఎస్‌బిఐ ఎదురుగా మురుగునీటిగుంట

నేరాలు ఘోరాలు

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- అచ్యుతాపురం : మండలంలోని వెదురువాడ గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై గురువారం రాత్రి 10.30 గంటల సమయంలో బస్సు ఢీకొని అనకాపల్లికి చెందిన ఆళ్ల రవికుమార్ (35) మృతి చెందినట్లు స్థానిక సిఐ నమ్మి గణేష్ తెలిపారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి క్షతగాత్రుడిని వైద్య చికిత్స నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్‌కి తరలించిగా, పరిస్థితి విషమించడంతో విశాఖ కెజిహెచ్‌కు రిఫర్ చేశారని పేర్కొన్నారు. విశాఖ కెజిహెచ్‌లో వైద్య సేవలు పొందుతూ చనిపోయినట్లు సిఐ తెలిపారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెల్లడించారు.

యువతి అదృశ్యం

ప్రజాశక్తి -కొత్తకోట: రావికమతం మండలం యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు కొత్తకోట ఎస్సై ఎం.శ్రీనివాస్ తెలిపారు. వివరాలివి. టి.అర్జాపురం పంచాయతీ పాత కొట్నాబిల్లి గ్రామానికి చెందిన తూబే లక్ష్మి (18) కొద్ది రోజులుగా రావికమతంలో టైలరింగ్ శిక్షణకు వెళుతోంది. ఈనెల 15న ఇంటి నుంచి రావికమతం వెళ్లిన ఆమె, ఇంటికి తిరిగి రాలేదు. తల్లిదండ్రులు రాత్రి వరకు చూసి రావికమతంలో పాటు బంధువులు ఇంటికి వెళ్లిన ఎటువంటి ఆచూకీ లభించలేదు. దీంతో తండ్రి పోతురాజు కొత్తకోట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మహారాజశ్రీ నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.55 /2006 E.P. 44/2019 E.A.41/2023

వాది / పిటిషనరు / డి.హెచ్.ఆర్.:
దొడ్డి దుర్గారావు
ప్రతివాదులు / రెస్పాన్డేంట్లు / జె.డి.ఆర్లు:
మంజు చిట్స్ & ఫైనాన్స్ కంపెనీ, నర్సీపట్నం రిప్రేసెంటెడ్ బై ఇట్స్ పార్టనర్ యర్రంశెట్టి వెంకట రమణమ్మ మరి ముగ్గురు.
సి.పి.సి. ఆర్డరు 5 రూలు 20 ప్రకారము ప్రతివాదులు / రెస్పాన్డేంట్లు/జే.డి.ఆర్డరు 21 రూలు 106 ప్రకారం అమలు నోటీసు ప్రకటన
1వ ప్రతివాది/జె.డి.ఆర్:
మంజు చిట్స్ & ఫైనాన్స్ కంపెనీ, నర్సీపట్నం రిప్రేసెంటెడ్ బై ఇట్స్ పార్టనర్ యర్రంశెట్టి వెంకట రమణమ్మ, భర్త లేటు నారాయణరావు సా॥ ఇంటి నెం.10-6-20/8, 1వ ఫ్లోర్, సాయిబాబా టెంపుల్ మార్కెట్ వీధి ఎదురుగా రాంనగర్, విశాఖపట్నం.
2వ ప్రతివాది/జె.డి.ఆర్:
యర్రంశెట్టి వెంకట రమణమ్మ, భర్త లేటు నారాయణరావు, సా॥ ఇంటి నెం.10-6-20/8, 1వ ఫ్లోర్ సాయిబాబా టెంపుట్ మార్కెట్ వీధి ఎదురుగా, రాంనగర్, విశాఖపట్నం.
3వ ప్రతివాది/జె.డి.ఆర్:
యర్రంశెట్టి వెంకట సత్య మంజుల, భర్త లేటు నారాయణరావు, సా॥ ఇంటి నెం.10-6-20/8, 1వ ఫ్లోర్ సాయిబాబా టెంపుట్ మార్కెట్ వీధి ఎదురుగా, రాంనగర్, విశాఖపట్నం.
4వ ప్రతివాది/జె.డి.ఆర్:
యర్రంశెట్టి శ్రీనివాస కార్తీక్, భర్త లేటు నారాయణరావు, సా॥ ఇంటి నెం.10-6-20/8, 1వ ఫ్లోర్ సాయిబాబా టెంపుట్ మార్కెట్ వీధి ఎదురుగా, రాంనగర్, విశాఖపట్నం.

పై నెంబరు పిటిషన్‌లో ప్రతివాదులు/రెస్పాన్డేంట్లు/జె.డి.ఆర్లు అయిన మీకు పలు పర్యాయములు కోర్టు నుండి మరియు రిజిస్టరు పోస్టు ద్వారానూ పిటిషన్ నోటీసులు పంపినప్పటికీ మీరు అందుకొని యుండలేదు. అందుపై శ్రీకోర్టు వారు మీకు పిటిషన్ నోటీసులు పత్రికా ప్రకటన ద్వారా పంపమని ఉత్తరువులు జారీ చేయించియున్నారు.

కాగా ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు అమలు శ్రీకోర్టు వారు **తే:22-10-2024కు** వాయిదా వేయించి ఉన్నారు. **తే:22-10-2024దిన** మీరు స్వయంగా కాని న్యాయవాది ద్వారా గాని హాజరయి మీకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల శ్రీకోర్టు వారికి తెలియజేసుకోనవలెను. లేని యెడల మీకు ఎట్టి ఆక్షేపణలు లేవని ఎంచి మీ పరోక్షములో శ్రీకోర్టు వారు తమ ముందున్న దస్తావేజుల ఆధారముగా తీర్పు చెప్పదరు.

వాయిదా తేది: 22-10-2024

మెట్ట ప్రభాకర్
న్యాయవాది, నర్సీపట్నం.
నర్సీపట్నం, సెల్: 8179154586,
తే:18-10-24 7989015974

మహారాజశ్రీ నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.64 /2006 E.P. 49/2019 E.A.143/2022

వాది / పిటిషనరు / డి.హెచ్.ఆర్.:
దొడ్డి సత్యనారాయణ (Died) మరి ఇద్దరు
ప్రతివాదులు / రెస్పాన్డేంట్లు / జె.డి.ఆర్లు:
మంజు చిట్స్ & ఫైనాన్స్ కంపెనీ, నర్సీపట్నం రిప్రేసెంటెడ్ బై ఇట్స్ పార్టనర్ యర్రంశెట్టి వెంకట రమణమ్మ మరి ముగ్గురు.
సి.పి.సి. ఆర్డరు 5 రూలు 20 ప్రకారము ప్రతివాదులు / రెస్పాన్డేంట్లు/జె.డి.ఆర్డరులకు నోటీసుల ప్రకటన
1వ ప్రతివాది/జె.డి.ఆర్:
మంజు చిట్స్ & ఫైనాన్స్ కంపెనీ, నర్సీపట్నం రిప్రేసెంటెడ్ బై ఇట్స్ పార్టనర్ యర్రంశెట్టి వెంకట రమణమ్మ, భర్త లేటు నారాయణరావు సా॥ ఇంటి నెం.10-6-20/8, 1వ ఫ్లోర్, సాయిబాబా టెంపుల్ మార్కెట్ వీధి ఎదురుగా రాంనగర్, విశాఖపట్నం.
2వ ప్రతివాది/జె.డి.ఆర్:
యర్రంశెట్టి వెంకట రమణమ్మ, భర్త లేటు నారాయణరావు, సా॥ ఇంటి నెం.10-6-20/8, 1వ ఫ్లోర్ సాయిబాబా టెంపుట్ మార్కెట్ వీధి ఎదురుగా, రాంనగర్, విశాఖపట్నం.
3వ ప్రతివాది/జె.డి.ఆర్:
యర్రంశెట్టి వెంకట సత్య మంజుల, భర్త లేటు నారాయణరావు, సా॥ ఇంటి నెం.10-6-20/8, 1వ ఫ్లోర్ సాయిబాబా టెంపుట్ మార్కెట్ వీధి ఎదురుగా, రాంనగర్, విశాఖపట్నం.
4వ ప్రతివాది/జె.డి.ఆర్:
యర్రంశెట్టి శ్రీనివాస కార్తీక్, భర్త లేటు నారాయణరావు, సా॥ ఇంటి నెం.10-6-20/8, 1వ ఫ్లోర్ సాయిబాబా టెంపుట్ మార్కెట్ వీధి ఎదురుగా, రాంనగర్, విశాఖపట్నం.

పై నెంబరు పిటిషన్‌లో ప్రతివాదులు/రెస్పాన్డేంట్లు/జె.డి.ఆర్లు అయిన మీకు పలు పర్యాయములు కోర్టు నుండి మరియు రిజిస్టరు పోస్టు ద్వారానూ పిటిషన్ నోటీసులు పంపినప్పటికీ మీరు అందుకొని యుండలేదు. అందుపై శ్రీకోర్టు వారు మీకు పిటిషన్ నోటీసులు పత్రికా ప్రకటన ద్వారా పంపమని ఉత్తరువులు జారీ చేయించియున్నారు.

కాగా ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు అమలు శ్రీకోర్టు వారు **తే:23-10-2024కు** వాయిదా వేయించి ఉన్నారు. **తే:23-10-2024దిన** మీరు స్వయంగా కాని న్యాయవాది ద్వారా గాని హాజరయి మీకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల శ్రీకోర్టు వారికి తెలియజేసుకోనవలెను. లేని యెడల మీకు ఎట్టి ఆక్షేపణలు లేవని ఎంచి మీ పరోక్షములో శ్రీకోర్టు వారు తమ ముందున్న దస్తావేజుల ఆధారముగా తీర్పు చెప్పదరు.

వాయిదా తేది: 23-10-2024

మెట్ట ప్రభాకర్
న్యాయవాది, నర్సీపట్నం.
నర్సీపట్నం, సెల్: 8179154586,
తే:18-10-24 7989015974

ముగిసిన శిక్షణ తరగతులు

ప్రజాశక్తి- పద్మనాభం : వార్డు సభ్యులు బాధ్యతగా వ్యవహరిస్తే, గ్రామపంచాయతీలు అభివృద్ధి బాటలో పయనిస్తాయని ఎంపిపి కె.రాంబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఉపసర్పంచ్‌లు, ఇద్దరేసి వార్డుసభ్యులకు రెండురోజుల శిక్షణ శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ, గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలప్పుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనిచేసిన వార్డు సభ్యులు, ఆ తర్వాత పంచాయతీ అభివృద్ధిలో అదే రకమైన చొరవ చూపరని అన్నారు. సర్పంచ్‌లు సైతం వార్డుసభ్యులను విస్మరించే పరిస్థితులే మెజార్టీచోట్ల ఉన్నాయన్నారు .దీంతో ఏడాది గడిచేసరికి ఎవరు వార్డుసభ్యులో అటు ప్రజలకు, ఇటు పంచాయతీ పాలకవర్గానికి కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. గ్రామపంచాయతీల తీర్మానాల్లో వార్డుసభ్యులూ కీలకమని గుర్తెరిగి వ్యవహరించాలని సూచించారు. శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న అంశాలను గ్రామాభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి వినియోగించాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం విజయ్‌కుమార్, ఇఒపిఆర్‌డి మీనాకుమారి, సూపరింటెండెంట్ జయ ఉమ పాల్గొన్నారు.

భీమునిపట్నం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ ఉప సర్పంచ్, వార్డు సభ్యుల శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిసాయి.ఎంపిడిఒ ఎన్ హనుమంత రావు మాట్లాడుతూ, రెండ్రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను గమనంలో ఉంచుకుని పంచాయతీల అభివృద్ధిలో ముఖ్య పాత్ర వహించాలని సూచించారు.

కె.కోటపాడు : గ్రామాల అభివృద్ధిపై పంచాయతీ పాలకులు దృష్టి సారించాలని ఎంపీడీవో సాంబశివరావు సూచించారు. స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో చివరి రోజు 16 గ్రామపంచాయతీల ఉప సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో స్థానిక సంస్థల పాత్ర ఎంతో కీలకమన్నారు. వార్డు సభ్యులు పంచాయతీ తీర్మానాలు విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సూపరింటెండెంట్ అప్పలరాజు, ఈవోపీఆర్డీ సుమతి తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభంలో మాట్లాడుతున్న ఎంపిపి రాంబాబు

మహారాజశ్రీ భీమునిపట్నం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 9/2023 in O.S.No. 354/2021

Between:
1. Jeeru Lokanadham
2. Jeeru Syamala ... DHRS / Petitioners
And:
1. Jeeru Srinivasa Rao
2. Jeeru Adilakshmi
... JDRS / Defendants

వేలం ప్రకటన

ఇందుమూలంగా ప్రజల యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తేది 07-11-2024న ఉదయం 10-30 నుంచి 5.00 సమయం లోపున పై కోర్టులో Public Auction వేసి Auctionలో వచ్చిన అమ్మకము మొత్తమును DHRS కు చెల్లించడ మగునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని కోర్టు వారి షరతులుకు లోబడి జరుగునని ఇందుమూలంగా ప్రజలు యావన్మందికి తెలియజేయడమైనది.

వేలం వేయు ఆస్తి వివరాలు

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, జీరుపేట విలేజ్, చిట్టవలస రెవెన్యూ తాలుకా డోర్ నెం. 8-62-176, అసెస్మెంట్ నెం. 1089003548, మొత్తం విస్తీర్ణం 154 చ॥గ॥ సర్వేనెం. 61/2లో భాగం 381/2 చ॥గ॥లో కట్టిన ఇల్లు సరిహద్దులు
తూర్పు పడమటలకు 13.87 అడుగులు
ఉత్తర దక్షిణములకు 25 అడుగులు
మొత్తం విస్తీర్ణము 381/2 చ॥గ॥
సరిహద్దులు:
ఉత్తరం: జీరు వెంకటరావుగారి తాలుకా కమ్మల ఇల్లు
దక్షిణం: జీరు పార్వతిగారి తాలుకా ఖాళీ స్థలం
తూర్పు : జీరు వెంకటరావుగారి తాలుకా కమ్మల ఇల్లు
పడమర : జీరు సూర్యనారాయణగారి తాలుకా ఖాళీ స్థలం
Amin Value Rs. 8,00,000/-
DHR Value : Rs. 7.50.000/-

M.V.PARVATEESAM
Advocate for the DHRS
11-30-21, Subhash Road,
భీమునిపట్నం Bheemunipatnam-531163.
తే:18-10-24 Cell : 9849652677

IN THE HONOURABLE COURT OF THE IVTH ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM
I.A. 213/2023 in O.S. 635/2016

Between:
Rasamsetti Rohini Satya (Minor)
Represented by her mother and Natural Guardian Rasamseeti Sruthi
... Petitioner / Plaintiff
And:
Rasamsetti Venkatanaidu @ 4 Others
... Respondents / Defendants

NOTICE

R-5: Pitta Pavani,
W/o. Marada Visweswara Rao,
Hindu, aged 41 yrs, R/at 12-113/1,
P,M.Palem, Madhurawada,
Visakhapatnam.

NOTICE

ఇందుమూలంగా మీకు (R5) తెలియజేయునది ఏమనగా పై దావాలో వాదిగారు దావా షెడ్యూలు ఆస్థులను "ఆరు వాటాలు"గా వేసి 1/6 వంతు వాటాను వాదిగారికి ఇవ్వమని కోరుచూ పై దావాను వేసివున్నారు. దావా పై కోర్టులో విచారణలో వుండగా దావాషెడ్యూలు ఆస్థిలో కొంతభాగాన్ని మీరు (R5) కొనివున్నారని, సదరు కొనుగోలు చెల్లదని పై వాదిగారు I.A.213/2023 in O.S. 635/202016 వేసి మిమ్మల్ని కూడా ఒక ప్రతివాదిగా చేర్చమని పెట్టివున్నారు. సదరు I.A.213/2023 in O.S. 635/202016 వాయిదా **తేది:21-11-2024న** మీ హాజరు నిమిత్తమైవున్నది. కావున మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై **తేదీన 10.30 గం॥లకు** పై కోర్టులో హాజరు అయ్యి, మీ తరపున వాదనను దాఖలు చేసుకోవలెను. లేనిచో మీ పరోక్షంలో వీరిపై కోర్టు వారు తగు "Orders" జారీ చేయుదురు అని ఇందు మూలంగా మీకు తెలియజేయడమైనది.

M.V.PARVATEESAM
వాది తరపున న్యాయవాది
11-30-21, Subhash Road,
భీమునిపట్నం Bheemunipatnam-531163.
తే:18-10-24 Cell : 9849652677

పాత ధరలకే మద్యం అమ్మకాలు!

ప్రారంభానికి నోచుకోని మరో రెండు మద్యం దుకాణాలు

ప్రజాశక్తి-పద్మనాభం : మండలానికి ఏడు మద్యం దుకాణాలు మంజూరు కాగా, వాటిలో ఐదింటిని ఈనెల 16న ప్రారంభించారు. మిగిలిన రెండు దుకాణాలను ఎక్కడ, ఎవరు ప్రారంభిస్తారో పత్తా లేకుండా ఉంది. మండలంలో రేవిడి, రెడ్డిపల్లిలో రెండేసి, ఐనాడలో ఒక మద్యం దుకాణాన్ని లాటరీ ద్వారా పొందిన వ్యక్తులు ప్రారంభించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో మిగిలిన రెండు దుకాణాలు ఎవరికి లాటరీలో దక్కాయో కూడా తెలియని పరిస్థితి ఉంది. ఢిల్లీకి చెందిన వ్యక్తులకు ఒక దుకాణం మంజూరైందని తెలుస్తుండగా, మరో దుకాణాన్ని లాటరీలో దక్కించుకున్న వారు పత్తా లేదు.

కాగా కొత్తగా ప్రారంభించిన మద్యం దుకాణాల్లో పాత రేట్లకే మద్యం అమ్మకాలు జరుగుతుండగా, ప్రభుత్వం ప్రకటించిన క్వార్టర్ మద్యం రూ.99కి ఎపుడిస్తారోనని మందుబాబులు ఆత్రంగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు ప్రారంభంకాని రెండు దుకాణాలను ఎక్కడ ఏర్పాటు చేస్తారోనని చర్చ సాగుతోంది. ప్రారంభించిన మద్యం దుకాణాలు మూడు గ్రామాలకు పరిమితం కావడంతో, మిగతా గ్రామాల్లో మద్యం ప్రియులకు బెల్ట్‌షాపులే దిక్కుగా మారనుందని, దీంతో గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు వెలుస్తాయనే చర్చ సాగుతోంది, దీంతో బెల్ట్‌షాపుల్లో మద్యం ధర మరింత ప్రియం అవుతుందని మందుబాబులు అంటున్నారు. కూటమి ప్రభుత్వం మద్యం విధానంలో తక్కువ ధరకే మద్యం దొరుకుతుందని ఆశించిన మందుబాబులకు ప్రస్తుతానికి ఆ ఆశ తీరే పరిస్థితి లేదనే చెప్పాలి.

విద్యాసంస్థల ఆకస్మిక తనిఖీ

మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న న్యాయమూర్తి వెంకటశేషమ్మ

ప్రజాశక్తి -మధురవాడ :మారికవలసలోని గిరిజన సంక్షేమ ప్రతిభా పాఠశాల, బాలికల కళాశాలతోపాటు బాలుర పాఠశాలను జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఎం. వెంకటశేషమ్మ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని వంటశాల, భోజనశాల, తరగతి గదులు, డార్మిటరీ, మరుగుదొడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్‌లు శివ ప్రసాద్, విశ్వనాథం పాల్గొన్నారు. అనంతరం చంద్రంపాలెం ఉన్నత పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులకు పోక్సోచట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, వాటి వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అమరావతిలో రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పాఠశాలలు, హాస్టళ్ల పరిశీలనకు వచ్చానని, తన పరిశీలనలో గుర్తించిన విషయాలను నివేదిస్తానని వెంకటశేషమ్మ వెల్లడించారు. చంద్రంపాలెం పాఠశాల హెచ్ఎం సోమయాజులు పాల్గొన్నారు.

విశ్వనాథ సాహిత్య సమాలోచనపై చర్చావేదిక

ప్రజాశక్తి-సీతమ్మధార : ద్వారకానగర్‌లోని విశాఖ పౌర గ్రంథాలయంలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా విశ్వనాథ సాహిత్య సమాలోచనపై చర్చావేదికను నిర్వహించారు. గ్రంథాలయ సహ కార్యదర్శి డాక్టర్ .డివి సూర్యారావు అధ్యక్షత వహించిన చర్చలో డాక్టర్ పేరి రవికుమార్ మాట్లాడుతూ, విశ్వనాథ సత్యనారాయణ బహుముఖ ప్రతిభను, ఆయన మేథోసంపత్తిని దృష్టాంతాలతో విశ్లేషించారు. పేరాల హరిప్రియ, డాక్టర్ జి.ఇందిర, మేడా మస్తాన్‌రెడ్డి, డాక్టర్ ఆతుకూరి వెంకటేశ్వర్లు, చిన సూర్యనాయణ, డాక్టర్ పేరాల బాలమురళి పాల్గొని, విభిన్న అంశాలపై మాట్లాడారు.

అన్నసమారాధన

అన్నసమారాధనను ప్రారంభిస్తున్న మేయర్ వెంకటకుమారి

ప్రజాశక్తి - ఆరిలోవ :విజయ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని 12వ వార్డు, ధూళి రఘు బ్రదర్స్ ఆధ్వర్యంలో పెదగదిలిలో శుక్రవారం మహా అన్నసమారాధనను నిర్వహించారు. నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పాల్గొని అన్నసమారాధనను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 5 వేల మంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాసరావు, శ్రీకృష్ణ యువజన సేవా సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాల్లో పల్లె పండగ

ప్రజాశక్తి-పద్మనాభం: మండలంలోని రేవిడి, వెంకటాపురం, కోరాడ, బిఆర్.తాళ్లవలస, అయినాడ తదితర పంచాయతీల్లో శనివారం పల్లె పండగ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ ఎం.విజయ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు.

మద్యం దుకాణం ఏర్పాటుకు
జివిఎంసి రక్షణగోడ తొలగింపు

రక్షణగోడ తొలగించి, నిర్మిస్తున్న మద్యం దుకాణం

ప్రజాశక్తి - ఆరిలోవ : 13వ వార్డు ఆరిలోవ కాలనీ చివరి బస్‌స్టాపు వద్ద జివిఎంసి రక్షణ గోడను తొలగించి కొత్తగా నిర్మించిన షాపుల్లో మద్యం షాపు ఏర్పాటుకు జోరుగా సన్నాహాలు చేస్తున్నారు. దీనికి వార్డు టిడిపి నాయకులు అండగా ఉంటూ, పనులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల జివిఎంసి రక్షణ గోడకు ఆనుకొని రెండు షాపులు నిర్మించారు. అధికారికంగా పడమర వైపు ద్వారం తెరిచేందుకు వీలు లేదు. ఎందుకంటే దానికి అనుకొని జివిఎంసి రక్షణ గోడఉండేది. ప్రస్తుతం మద్యం షాపు కోసం ఇటువైపు షాపులు నిర్మించి, జివిఎంసి రక్షణ గోడను తొలగించేసారు.

ప్రవేశం లేని వైపు షాపులు నిర్మించి ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేసి వాణిజ్య అవసరాల కోసం షాపులు అద్దెలకు ఇవ్వడంపై సచివాలయం సిబ్బంది ఎటువంటి అభ్యంతరం తెలకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, జివిఎంసి రక్షణగోడను కూలగొట్టి, మద్యం దుకాణాలు ఏర్పాటుకు యత్నిస్తున్న ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు వస్తు ప్రదర్శన

ప్రజాశక్తి - ఆరిలోవ : దయాల్‌బాగ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ కేంద్రాలలో వ్యవస్థాపకులు, విద్యార్థులు తయారు చేసిన ఉత్పత్తులను శనివారం ఎంవిపి కాలనీ, ఉషోదయ జంక్షన్, ఉషోదయ ఫంక్షన్ హాల్‌లో వస్తు ప్రదర్శన, అమ్మకాలను జరపనున్నట్టు ఇనిస్టిట్యూట్ ఇన్‌ఛార్జి దక్షిణామూర్తి తెలిపారు. శుక్రవారం దయాల్‌నగర్‌లోని దయాల్‌బాగ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్‌లో విలేకర్లతో డిఇఐ అపెక్ సెంట్రల్ కోఆర్డినేటర్ ప్రేమ్ స్వరూప్ మాట్లాడుతూ, తక్కువ చదువుకున్న వారిలో దాగి ఉన్న స్కిల్స్‌ను బయటకు తీసి, ఆయా అంశాల్లో వారికి శిక్షణనిచ్చి, ఉపాధి కల్పించడమే ధ్యేయంగా డిఇఐ ఎ

ఇప్పటివరకు సుమారు 20 వేల మందికి శిక్షణ ఇచి ఉపాధికల్పించిందన్నారు. నేడు వివిధ కేంద్రాల్లో తయారు చేసిన టై అండ్ బ్లాక్ ప్రింటెడ్ చీరలు, దుప్పట్లు, బెడ్ షీట్లు, దివాన్ సెట్‌లు, కుషన్ పిల్లో కవర్లు, బ్యాగులు, కుర్తాలు, పిల్లల దుస్తులు, పెట్టీ కోట్లు అమ్మకానికి ఉంచనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 వరకు ఈ ప్రదర్శన ఉంటుందన్నారు.

జిఓ117ను రద్దు చేయాలి : యుటిఎఫ్

యుటిఎఫ్ మండలశాఖ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి- పద్మనాభం : ప్రభుత్వ విద్యకు శరాఘాతంలా ఉన్న ఎన్‌ఇపి జిఒ 117ను తక్షణమే రద్దు చేయాలని యుటిఎఫ్ విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్ అంబేద్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పద్మనాభంలో యుటిఎఫ్ శాఖ పద్మనాభం మండల శాఖ స్వర్ణోత్సవ మహాసభలో మాట్లాడుతూ, యుటిఎఫ్ పోరాటాలు, సాధించిన విజయాలు, సంఘం ప్రస్థానం గురించి వివరించారు. యుటిఎఫ్ భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 30శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలని కోరారు.

యుటిఎఫ్ మండలశాఖ నూతన కార్యవర్గం

ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షులుగా ఎంవివిఎస్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బోని చిన్నారావు, సహాధ్యక్షులుగా డివి పార్వతి, కె వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కోలా సన్యాసిరావు, కోశాధికారిగా ప్రభాకరరావు, మిగతా సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పాడ రాము వ్యవహరించారు.

నేడు విద్యార్థులకు నైపుణ్య పరీక్షలు

ప్రజాశక్తి-ఆనందపురం: మండలంలోని గిడిజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కిల్ డెవలప్‌మెంట్‌పై పోటీ పరీక్షలు శనివారం నిర్వహిస్తున్నట్లు మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ అధినేత గట్టమనేని సుభాష్ చంద్రబోస్ తెలిపారు.

గిడిజాల హైస్కూల్ 7, 8, 9,10 తరగతులకు చెందిన 250 మంది విద్యార్థులు ఈ పోటీ పరీక్షల్లో పాల్గొంటారని, వీటిల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోతో పాటు నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి, వారి పురోభివృద్ధికి దోహదపడాలనే ఉద్దేశ్యంతోనే ఈ పోటీ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎంఎంసి మాజీ చైర్మన్‌కు
ముత్తంశెట్టి పరామర్శ

సూర్యనారాయణను పరామర్శిస్తున్న ముత్తంశెట్టి

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని తాళ్ల వలస పంచాయతీ గొల్లల తాళ్లవలసకు చెందిన ఎంఎంసి మాజీ చైర్మన్ యలమంచిలి సూర్య నారాయణను మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శుక్రవారం పరామర్శించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సూర్యనారాయణ ఇంటికే పరిమితమయ్యారన్న విషయాన్ని తెలుసుకున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు, స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

నిత్యావసరాల ధరాభారంపై సిపిఐ నిరసన

మధురవాడలో నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నేతలు

ప్రజాశక్తి -మధురవాడ : నిత్యావసరాల ధరాభారంపై సిపిఐ ఆధ్వర్యంలో కొమ్మాది కూడలి వద్ద భవన నిర్మాణ కార్మికులకు కరపత్రాల పంపిణీ నిరసన చేపట్టారు. సిపిఐ మధురవాడ ఏరియా కార్యదర్శి వి సత్యనారాయణ మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారం కొచ్చిన తర్వాత విపరీతమైన ధరల పెంపుతో సామాన్యుల జీవితం దుర్భరమైందని, ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడుతున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంఎ బేగం, అప్పలరాజు, షేక్ మెహిన్, అప్పారావు, రాంబాబు, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

తగరపువలస :నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ భీమిలి ఏరియా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జంక్షన్‌లో నిరసన తెలిపారు పార్టీ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు కార్యక్రమంలో సిపిఐ, ఎఐటియుసి నాయకులు కానూరి రాంబాబు, కొండపు ఈశ్వరరావు, సిహెచ్ నరసింహులు, ఎం.అప్పలరాజు, ఎస్.ఆదినారాయణ పాల్గొన్నారు

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకళింపు చేసుకోవాలి

అవంతి విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే వేడుకల్లో జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజ్యలక్ష్మి

విద్యార్థులకు బహుమతులిస్తున్న జెఎన్‌టియు విసి రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి -తగరపువలస : నేటున్న ప్రత్యేక పరిస్థితుల్లో ప్రతి విద్యార్థీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకళింపు చేసుకోవాలని విజయనగరం, జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జెఎన్‌టియు విసి డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, సాంకేతికరంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నైపుణ్యతను పెంచుకుని చక్కని ప్రణాళికతో ముందుకు వెళితే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని సూచించారు.

అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా క్రమశిక్షణతో చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఉద్యోగాలు సాధించడమే కాకుండా, వాటిని కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విశాఖ ఎన్ఎస్‌టిఎల్ శాస్త్రవేత్త డాక్టర్ వి రామకృష్ణ మాట్లాడుతూ,. ఎంచుకున్న సబ్జెక్టులో పట్టు పెంచుకోవాలని సూచించారు. విశాఖ మైక్రో సాఫ్ట్ టెక్నాలజీస్‌ఆపరేషన్స్ హెడ్ నాగవెంకట కొండేయపాటి మాట్లాడుతూ, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ యుగంలో ప్రతి రంగంలోనూ పోటీ అనివార్యమైందని, దానికి అనుగుణంగా నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు కార్యక్రమంలో అవంతి ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపల్స్ , అధ్యాపకులు పాల్గొన్నారు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందజేశారు

మున్సిపల్ టీచర్ల సమస్యలపై యుటిఎఫ్ నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి

మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యంపై ఏపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యాన ఉపాధ్యాయులు శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయం సమీపంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. మున్సిపల్ హైస్కూల్స్‌లో ఇప్పటికీ తగినంత మంది సబ్జెక్టు టీచర్లు లేరని, ప్రమోషన్లు, బదిలీలు రెగ్యులర్‌గా జరగడం లేదని, ఎప్పుడు నిర్వహిస్తారో తెలియని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ, పంచాయితీ రాజ్ టీచర్లకు ఇచ్చినట్లే మున్సిపల్ టీచర్లకు అర్బన్ ఎంఈఓ పోస్టులు ఇవ్వాలన్నారు. మున్సిపల్ టీచర్ల పిఎఫ్ ఖాతాలు మున్సిపాలిటీలలో నిరుపయోగంగా పడి ఉన్నాయని, జీతాల నుండి మినహాయించే సొమ్ము వారి ఖాతాలకు జమ చేసేందుకు గాని, ఖాతాలలో ఉన్న సొమ్ము అవసరాలకు వినియోగించు కునేందుకు గాని అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించినా పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. మున్సిపల్ టీచర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి. శ్రీలక్ష్మి, జిల్లా కార్యదర్శులు జివిఎస్ ప్రకాష్, శేషుబకుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు ఎల్లయ్యబాబు, ఎంవి.అప్పారావు, మున్సిపల్ నాయకులు అక్కునాయుడు, సతీష్, రాజునాయుడు, నరసింహమూర్తి, జగన్, వేణు గోపాల్, సీనియర్ నాయకులు బాబూరావు, రవి, సత్యవేణు, ఆశ, శంకర్,అజయ్, తేజ్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యాన నిరసన తెలుపుతున్న మున్సిపల్ ఉపాధ్యాయులు

రక్తదాన శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న ఎస్‌పి దీపిక

పోలీసుల రక్తదానం

ప్రజాశక్తి- అనకాపల్లి

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు - 2024 కార్యక్రమంలో భాగంగా విశాఖ కైలాసగిరి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయం వద్ద ఎన్టీఆర్ మెమోరియల్ బ్లడ్ సెంటర్ వారి సౌజన్యంతో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని అనకాపల్లి జిల్లా ఎస్పీ ఎం.దీపిక ప్రారంభించారు. సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్, స్పెషల్ పార్టీ పోలీసులు, హోంగార్డులు స్వచ్ఛందంగా వచ్చి సుమారు 65 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. రక్తదానం చేసిన అధికారులను, సిబ్బందిని ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న అందరూ సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలన్నారు. ప్రమాదాల్లో గాయాల పాలైన వ్యక్తుల ప్రాణాలు రక్షించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్‌రావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కే.వీ.సత్యనారాయణ, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇనస్పెక్టర్ లు చంద్రశేఖర్, బాల సూర్యారావు, మన్మధరావు, సతీష్, నరసింహమూర్తి, సంజీవరావు అనకాపల్లి రూరల్ ఎస్సై వి.సత్యనారాయణ, ఏ.ఆర్ ఎస్సై ఆదినారాయణ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్టీఆర్ మెమోరియల్ బ్లడ్ సెంటర్ డాక్టర్ సోమశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆవు పాలు సేకరణ ధర తగ్గించడం సరికాదు

ప్రజాశక్తి- కె.కోటపాడు : విశాఖ డెయిరీ యాజమాన్యం ఆవుపాలు సేకరణ ధరను లీటర్‌కు రూ.3 చొప్పున తగ్గించడం దుర్మార్గమైన చర్య అని ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయినిబాబు, మండల కార్యదర్శి వనం సూర్యనారాయణ అన్నారు. స్థానిక విలేకరులతో శుక్రవారం వారు మాట్లాడుతూ అన్ని రకాల ధరలు పెరుగుతున్న తరుణంలో పాల సేకరణ ధరలు పెంచాల్సి పోయి తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చే పాల ధర తగ్గించినప్పుడు, వినియోగదారులకు డెయిరీ అమ్మే పాలు, పాల ఉత్పత్తులు, రైతులకు అందించే పశువు దాణా ధరలు కూడా తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. నూకలు, తౌడు ధరలు రోజు రోజుకు పెరుగుతుండడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. రైతుల జీవనోపాధిగా ఉన్న పాడిని విశాఖ డెయిరీ యాజమాన్యం అడ్డిగోలుగా దోచుకుని పాడి రైతులకు అన్యాయం చేయడం దారుణమన్నారు. విశాఖ డెయిరీ యాజమాన్యం తగ్గించిన పాల ధరను వెంటనే పెంచకపోతే పాడి రైతులతో కలిసి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం 2024-25 విద్యా సంవత్సరానికి ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ అడ్మిషన్ల తేదీ పొడిగించినట్టు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకట లక్ష్మమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 25వ తేదీ వరకు, 200 రూపాయల అపరాధ రుసుముతో ఆన్లైన్ సబ్మిట్ చేసేందుకు 26 నుంచి 29 వరకు, 200 రూపాయల అపరాధ రుసుము చెల్లించి ఆన్లైన్లో సబ్మిట్ ఈ నెల 30, 31 తేదీల్లో చేసుకోవచ్చన్నారు. అదనపు సమాచారం కోసం www.apopen-school.ap.gov.in వెబ్సైట్‌ను సంప్రదించాలని కోరారు.

శ్రమదానంతో రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి -అనకాపల్లి : పంచాయతీ వారోత్సవాలు సందర్భంగా మండలంలోని ఊడేరు మెయిన్ రోడ్డును దాతల సహకారం, శ్రమదానం ప్రజలు నిర్మించారు. గ్రామంలో గల 15 లారీల ఓనర్స్ ఉచితంగా లారీలతో మెటల్‌తో కూడిన మట్టి తోలడం, స్థానిక స్టోన్ క్రషర్స్, మాధవ స్టోన్ క్రషర్స్, జగదాంబ స్టోన్ క్రషర్స్, సుధా స్టోన్ క్రషర్స్, అంజనీ స్టోన్ క్రషర్స్, దోజర్లు జెసిబిలు మిషన్స్ సహకారంతో ఈ శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. ఇందుకు సహకరించిన అందరికీ మాజీ ఉపసర్పంచ్ దండుపాటి గంగరాజు, ఇంటి తాతారావు, చిన్న గంగరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఘనంగా ఎమ్మెల్యే రాజు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వడ్డాది : చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బుచ్చియ్యపేట మండలం వడ్డాదిలో టిడిపి టౌన్ అధ్యక్షుడు దొండా నరేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. టిడిపి నేతలు ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నేతలు దొండా గిరిబాబు, సాయం శేషు, ఎస్.శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి పేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

23న వాహనాల బహిరంగ వేలం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా ఆర్టీవో కార్యాలయ పరిధిలో రవాణా శాఖ అధికారులు సీజ్ చేసిన వాహనాలను ఈనెల 23న బహిరంగ వేలం వేయనున్నట్టు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ వేలంలో ఆసక్తి గలవారు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

అభిజిత్ పరిశ్రమ గేట్ ముందు మోకాళ్లపై నిరసన తెలుపుతున్న కార్మికులు

అభిజిత్ కార్మికులు మోకాళ్లపై నిరసన

ప్రజాశక్తి-అచ్చుతాపురం

అభిజిత్ ఫెర్రో టెక్ కంపెనీ యాజమాన్యం ప్రకటించిన లే ఆఫ్‌ను ఎత్తివేసి, కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు అభిజిత్ పరిశ్రమ గేట్ వద్ద శుక్రవారం మోకాళ్లపై నిరసన తెలిపారు. పరిశ్రమ మూతపడి ఐదు రోజులు కాగా, ఆ రోజు నుండి కార్మికులు నిరసన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వానికి, యాజమాన్యానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము, మండల కన్వీనర్ కె సోము నాయుడు మాట్లాడుతూ అక్రమ లే ఆఫ్‌ను తీవ్రంగా ఖండించారు. ఉపాధి కోల్పోయిన వెయ్యి మంది కార్మికులకు పరిశ్రమలో వెంటనే పనులు కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కార్మికులు, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

జాయింట్ కలెక్టర్ జాహ్నవి

ప్రజాశక్తి - యలమంచిలి

విద్యార్థులు ఏ రంగంలో రాణించాలన్నా సృజనాత్మక అవసరమని, దాన్ని గుర్తించి వెలికితీయడానికి అధ్యాపకులు ప్రయత్నించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అన్నారు. మండలంలోని కొక్కిరాపల్లిలో ఉమ్మడి విశాఖ జిల్లా గురుకుల పాఠశాలల సైన్స్‌ఫేర్ శుక్రవారం జరిగింది. దీనిని స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ జాయింట్ కలెక్టర్ జాహ్నవితో కలిసి ప్రారంభించారు. విద్యార్థులు స్వచ్ఛమైన ఆంగ్లంలో తమ ప్రాజెక్టులు గురించి వివరించడాన్ని వారు మెచ్చుకున్నారు. అదే సమయంలో అమ్మ భాషను విస్మరించొద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్‌కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి స్టాండర్డ్సను అంకిత భావంతో గురుకులాల్లో అందిస్తున్నందుకు టీచర్లను మెచ్చుకున్నారు. దాదాపు 11 గురుకులాల నుంచి వచ్చిన విద్యార్థులు 20 ప్రాజెక్టులు విశదీకరించారు. కార్యక్రమంలో డిఇఒ వెంకటలక్ష్మి, డిసిఒ రూపవతి, డిప్యూటీ డిఇఒ అప్పారావు, వైస్ ఎంపిపి రాజాన శేషు, ఎంఇఒ అరుణకుమార్, రాజేశ్వరి, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ రూపవతి, ఉపాధ్యాయులు విశ్వేశ్వరరావు, కూటమి నాయకులు బొద్దపు శ్రీను, కొటారు సాంబ, ఆడారి రమణబాబు, ఆదిమూర్తి పాల్గొన్నారు.

సైన్స్‌ఫేర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుందరపు

గౌరీ పరమేశ్వరుల మహోత్సవ ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి-మునగపాక : మండలంలోని నాగులపల్లి గ్రామంలో శ్రీగౌరీ పరమేశ్వరుల మహోత్సవం ప్రక్రియ గురువారం రాత్రి అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా గ్రామంలో విశ్వబ్రాహ్మణులు తయారు చేసిన శ్రీ గౌరీ పరమేశ్వరుల విగ్రహాన్ని మేళతాళాలతో గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహించి రావి చెట్టు వద్ద గల శ్రీగౌరీ పరమేశ్వర ఆలయంలో నిలుపుదల చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యల్లపు వెంకట భాస్కరరావు, పొలమరశెట్టి నాగు, బొడ్డేడ గోవింద, పోలమరశెట్టి నూకాలయ్య, రెడ్డి ఈశ్వరరావు, కాండ్రేగుల మోది నాయుడు, మళ్ల తేజ, మళ్ల అప్పలనాయుడు, పాము శ్రీను, మళ్ల మోహన్, బొడ్డేడ మహాలక్ష్మి నాయుడు, కర్రి గోవిందా, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల స్వాధీనం

ప్రజాశక్తి- సబ్బవరం

మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయితీ పరిధిలో ఆక్రమణకు గురైన కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక తహసిల్దార్ బి.చిన్నికృష్ణ తెలిపారు. సబ్బవరం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 277/1లో 9 ఎకరాల 32 సెంట్లు, సర్వే నెంబర్ 449/9లో 6 ఎకరాల 7సెంట్లు ప్రభుత్వ వాగుల పోరంబోకు భూములను సబ్బవరం పంచాయితీకి చెందిన వారు ఆక్రమణ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా ప్రభుత్వ భూముల్లో స్థానిక ఆర్ఐ వీరయ్య, రెవెన్యూ సిబ్బందితో కలిసి తహశీల్దారు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్రమణ భూములను స్వాధీనం చేసుకొని, ఆక్రమదారులకు నోటీసులు ఇచ్చి ఎండార్స్మెంట్ తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ ప్రభుత్వ భూముల్లో ఎటువంటి నిర్మాణాలు, కార్యకలాపాలు చేపట్టినా, పనులు చేసినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్వాధీనం చేసుకున్న భూమిలో బోర్డు వేసిన రెవెన్యూ సిబ్బంది

వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చోడవరం రూరల్ : ప్రమాదంలో కాలు విరిగిపోయిన వ్యక్తికి వైద్య ఖర్చుల నిమిత్తం స్నేహాంజలి ఫర్ పూర్ ఆర్గనైజేషన్ తరుపున రూ.10వేలు ఆర్థిక సాయం శుక్రవారం అందించారు. చోడవరం మండలం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన ముద్దల శ్రీనుకి చిన్నతనంలోనే ఒక కాలు విరిగిపోయింది. 20 రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనుకి రెండో కాలు విరిగిపోయింది. దీంతో కాలు నరాలు చిట్లిపోయాయి. ఆపరేషన్‌కు ఆరోగ్య శ్రీ వర్తించలేదు. ఆపరేషన్‌కు లక్ష రూపాయల వరకు అవుతుందని డాక్టర్లు చెప్పారు. ఆయనకు సహాయం చేయడానికి తనవాళ్ళు అంటూ ఎవరూ లేని పరిస్థితుల్లో వెంకన్నపాలెం ప్రభుత్వ ఉపాధ్యాయుడు గోవింద్ విరాళాలు సేకరించి ఆపరేషన్ చేయించారు. ఈ విషయం తెలుసుకున్న స్నేహాంజలి ఫర్ పూర్ ఆర్గనైజేషన్ సభ్యులు శుక్రవారం బాధితుడు శ్రీను ఇంటికి వెళ్లి పరామర్శించి, వైద్య ఖర్చులు కోసం రూ.10వేలు అందించారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు కోరిబిల్లి బాలకృష్ణ, ఫణీంద్ర, వాలంటీరు కరక గోవింద, తీటి నూకరాజు, రేగిన అప్పారావు పాల్గొన్నారు.

కోడూరులో భూ సర్వే అడ్డగింత

- నష్టపరిహారం చెల్లించకుంటే భూములు ఇచ్చేది లేదు
- న్యాయం చేకుంటే కోర్టును ఆశ్రయిస్తాం : రైతులు

ప్రజాశక్తి-అనకాపల్లి

మండలంలోని కోడూరు సర్వే నెంబర్ 20లో కలెక్టర్ బంగ్లా నిర్మాణం నిమిత్తం అధికారులు చేపట్టిన సర్వేను బాధిత రైతులు శుక్రవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కోడూరు సర్వే నెంబర్ 20లో 39.38 ఎకరాల్లో 2016లో అప్పటి ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్ యువరాజ్ రైతుల అర్జీలకు స్పందించి తమ భూములను సందర్శించి ఆర్డీవోకి ప్రొసీడింగ్స్ ఇచ్చారని తెలిపారు. 2016 అప్పటి ఆర్డీవో, ఎంఆర్ఓ ఆదేశాలతో వీఆర్వో, ఆర్ఐ, సర్వేయర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ సర్వే జియో కాన్ సర్వే చేసి, లబ్ధిదారులను గుర్తించి, పలుమార్లు గ్రామసభలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. దీనిపై ఎటువంటి అభ్యంతరాలు లేవన్నారు. 2017లో లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేస్తామని రెవిన్యూ అధికారులు రైతుల బ్యాంకు అకౌంట్ నంబర్లు తీసుకున్నారని, అయితే నగదు జామ చేయలేదని పేర్కొన్నారు. 2018లో రైతులంతా హైకోర్టును ఆశ్రయించగా, కోర్ట్ తమకు స్టేటస్ కో ఇచ్చిందని తెలిపారు.

ఈ నేపథ్యంలో 2022లో రెవెన్యూ అధికారులు తమ భూముల్లో కలెక్టర్ బంగ్లా కట్టడానికి ప్రయత్నించగా తాము అడ్డుకోవడం జరిగిందని చెప్పారు. గత అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి కోర్ట్ కేసు విత్ డ్రా చేసుకొంటే 3నెలలో నష్ట పరిహారం ఇప్పిస్తానని స్వయంగా నచ్చచెప్పారని గుర్తు చేశారు. గత ఆర్డీవో చిన్నికృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీరామ్మూర్తి రైతులతో సమావేశం నిర్వహించి కోర్ట్ కేసు విత్ డ్రా చేసుకోమని డీటీ స్వయంగా తమను హైకోర్టుకు తీసుకెళ్లి కేసు విత్ డ్రా చేయించారని తెలిపారు. నష్టపరిహారం కోసం నాలుగు నెలలుగా కలెక్టర్ ఆఫీస్, ఆర్‌డిఓ ఆఫీస్, ఎంఆర్ఓ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నామని, ఒక నెలలో అమౌంట్ వచ్చేస్తుందని, బ్యాంకు అకౌంట్ నెంబర్స్ తీసుకున్నారని తెలిపారు. ఇదిలా ఉండగా ఈ నెల 17న రీ సర్వే చేస్తామని, కొత్త కథ మొదలుపెట్టారని, ఎన్నిసార్లు సర్వేలు చేస్తారని, సర్వేలు వద్దని రైతులు అడ్డగించారు. రైతులకు అమౌంట్ ఎప్పుడేస్తారని ప్రశ్నించారు. ఎంక్వయిరీ చేయాలనుకుంటే, కలెక్టర్ సమక్షంలో చేసి, తమకు త్వరగా బేసిక్ వేల్యూ 100శాతం అమౌంట్ ఇవ్వాలని, లేకుంటే తమ భూములు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. కలెక్టర్ బంగ్లాకు ఆక్రమించిన భూమిని తిరిగి తమకు ఒప్పగించాలన్నారు. లేకుంటే ఆధారాలతో కోర్ట్‌ను ఆశ్రయిస్తామని, రైతుల పొట్టలు కొట్టవద్దని అధికారులు ముందు గగ్గోలు పెట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొర్లె అప్పలరాజు, లాలం నాయుడు, పైలా స్వామి నాయుడు, వరహాలు, జెర్రిపోతుల రమణ, పైలా సరోజినీ, లాలం అప్పలనాయుడు, పైలా మహాలక్ష్మి నాయుడు, గొర్లె దాలి నాయుడు, రైతులు పాల్గొన్నారు.

అధికారులను అడ్డుకొని ప్రశ్నిస్తున్న రైతులు

నట్టల నివారణ మందు వస్తున్న నర్సింగబిల్లి పశువైద్యాధికారి

నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

ఈనెల 16 నుంచి 30 వరకు గొర్రెల మేకల నట్టల నివారణ మందును జిల్లావ్యాప్తంగా వేస్తున్న నేపథ్యంలో పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ రామ్ మోహన్రావు తెలిపారు. అనకాపల్లి మండలంలో సీతానగరం, మాకవరం సుందరయ్యపేట గ్రామాల్లో 440 గొర్రెలకు, 320 మేకలకు, కసింకోట మండలంలో గొబ్బూరు, అచ్చర్ల, తీడ 750 గొర్రెలకు 400 మేకలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి సౌజన్య, సీతానగరం పశు వైద్యాధికారి రామారావు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట మండలం గొబ్బూరు గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నర్సింగబిల్లి పశు వైద్య అధికారి డాక్టర్ చైతన్య మణి చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నట్టల నివారణ చేయడం ద్వారా జీవాలు ఆరోగ్యంగా చురుకుగా ఉంటాయి, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, జీవాల్లో మాంసం, ఉన్ని దిగుబడి నాణ్యత పెరుగుతుందని, పిల్లల్లో మరణాల సంఖ్య తగ్గుతుందని తెలిపారు. పొట్టేలు సగటున 2 కేజీలు అధిక బరువు పెరిగి 10 శాతం ఎక్కువ లాభాన్ని పొందే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సిబ్బంది రూపవతి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని మడుతూరు ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్టు కొమ్మలు తొలగించే పనుల నేపథ్యంలో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మడుతూరు, ఇరికిరెడ్డిపాలెం, రాజానపాలెం, తంతడి వాడపాలెం, అంగనావిపాలెం, దాసరి పాలెం, యాతపాలెం గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

దుర్గాదేవికి సామూహిక కుంకుమ పూజలు

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ, పెదనాయుడుపాలెం గ్రామంలో శ్రీకోదండ సీతారామ లక్ష్మణ ఆలయం (రామకోవెల) ఆవరణలో దుర్గాదేవికి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని జివిఎంసి 79వ వార్డు గొన్న కళాశాలలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. మండల తహశీల్దారు అంబేద్కర్, ఎంపీడీవో శ్యామ్ సుందర్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు అర్జునరావు ఓటు హక్కు ఏ విధంగా వినియోగించుకోవాలో విద్యార్థులకు తెలియజేశారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, దానిని వినియోగించుకోకపోవడం వల్ల వచ్చే పరిణామాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గొన్న కళాశాల ప్రిన్సిపల్ పిఎస్ఎస్ మూర్తి, విభాగాధిపతులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

పిరమిడ్ ధ్యాన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

పిరమిడ్ ధ్యాన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి, నందనవనం అధ్యక్షులు బొడ్డేడ మురళి అన్నారు. నందనవనం నూకాంబిక నగర్ రోడ్డు కర్రివారి వీధిలో బుద్ద పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్టు సారథ్యంలో త్రిపుర సుందరి పిరమిడ్ ధ్యాన కేంద్రం రెండవ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో బొడ్డేడ మురళి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అని, ధ్యానం అనేది ఒక మానసిక సత్ప్రవర్తన అని తెలిపారు. అనంతరం బొడ్డేడ మురళిని నందనవనం ముఖ్య సలహాదారులు కాండ్రేగుల భాస్కరరావు దుస్సాలువ వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ ధ్యాన కేంద్రం వ్యవస్థాపకురాలు సుందరి, కోరిబిల్లి అచ్యుత నరసింగరావు తదితరులు, మహిళలు పాల్గొన్నారు.

బొడ్డేడ మురళిని సత్కరిస్తున్న దృశ్యం

12 నీటి శుద్ధీకరణ ప్లాంట్ల ఏర్పాటుకు సన్నాహాలు

ప్రజాశక్తి - యలమంచిలి

మున్సిపాలిటీలో నీటి శుద్ధీకరణకు శ్రీకారం చుట్టారు. దీని విషయమై శుక్రవారం ఆర్డీఓ ఆయేషా బేగం మున్సిపల్, రెవెన్యూ అధికార్లతో కలిసి స్థల పరిశీలన చేశారు. మొత్తం 12 నీటి శుద్ధి ప్లాంట్‌ల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ నిమిత్తం మూడు ప్రాంతాలను పరిశీలించారు. పెంజెరువు, ఎర్రవరం, పెద్దపల్లి ప్రాంతాల్లోని చెరువు ప్రాంతాల్లోని ప్రైవేటు భూముల్ని పరిశీలించి అనుకూలమైన భూముల్ని సేకరించడానికి పూనుకున్నారు. దీనికి అవసరమైన సమాచారాన్ని మున్సిపాలిటీ తరఫున టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీలక్ష్మి, రెవెన్యూ తరఫున ఆర్ఐ విష్ణు హాజరై ఆయా భూముల వాస్తవ పరిస్థితులు వివరించారు. త్వరలోనే పనులు చేపడతామని మున్సిపల్ అధికార్లు తెలిపారు. ఇప్పటికే ఇటువంటి ప్లాంట్ రామనగర్ టిడ్కో కాలనీలో ఉందని శ్రీలక్ష్మి పేర్కొన్నారు.

గ్రామాల్లో 'పల్లె పండగ'

శంకుస్థాపన చేస్తున్న యలమంచిలి ఎమ్మెల్యే విజయ్‌కుమార్

భాగంగా ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శుక్రవారం కాజీ పాలెం, జగన్నపేట, తిమ్మరాజుపేట, హరిపాలెం, ఎర్రవరం, ఉప్పవరం, ఎం జగన్నాథపురం గ్రామాలలో పర్యటించారు. సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు జె శ్రీనివాసరావు, కూటమి నాయకులు జె నర్సింగరావు, బి రాందాస్, ద్వారపురెడ్డి బాబ్జీ, పీలా తులసిరాము, ఎస్ శివ బాబు నాయుడు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సబ్బవరం

పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సుడిగాలి పర్యటించారు. రూ.2.8కోట్లతో తవ్వవానిపాలెం, అమృతపురం, పెదగొల్లలపాలెం, బాటజంగాలపాలెం, ఆసకపల్లి, సబ్బవరం మేజర్ పంచాయతీ సాయినగర్, చినగొల్లలపాలెం, సబ్బవరం సచివాలయం 1, 2, 4, గుల్లేపల్లి, ఎల్లుప్పి మర్రిపాలెం, బోదువలస గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. సాయినగర్‌లో రూ.52.7 లక్షలతో ఐదు పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.పద్మజ, ఈవోఆర్డి చైతన్య, టిడిపి కూటమి నేతలు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకటరమణ, మిడతాడా మహాలక్ష్మి నాయుడు, గండి ముత్యాల నాయుడు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : పల్లె పండగ కార్యక్రమంలో

నక్కపల్లి:మండలంలోని శుక్రవారం నక్కపల్లి ఉపమాక పంచాయతీ అయ్యన్నపాలెం, రాజయ్యపేట, పెద్ద తీనార్ల, జానకయ్య పేట గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. సిసి రోడ్లు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారామరాజు, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా పరిషత్ కోఆప్షన్ మాజీ సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, సిహెచ్ రామ సూర్యనారాయణ రాజు, మీగడ సత్తిబాబు పాల్గొన్నారు.

నాతవరం: మండలానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూ.21 కోట్లు మంజూరు చేశారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ తెలిపారు. నాతవరం, మర్రిపాలెం, డి ఎర్రవరం గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, మాజీ జెడ్పిటిసి కరక సత్యనారాయణ మాట్లాడుతూ, పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సుమారు 55 పనులకు శంకుస్థాపనలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు, నేతల విజయకుమార్, సింగంపల్లి సన్యాసిదేముడు, మాజీ ఎంపీటీసీ అప్పిరెడ్డి మాణిక్యం, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గొలుగొండ:మండలంలోని లింగంపేట పంచాయతీలో పల్లె పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా లింగంపేట, రామచంద్రపురం గ్రామాల్లో సీసీ రోడ్లకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్, మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మరిసా వెంకటరమణ, సర్పంచ్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

గుండుపాలలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గుండుపాల మాజీ సర్పంచ్ గుమ్మడి చిన్నబ్బాయి, భీమిరెడ్డి సత్యనారాయణ, పాకలపాడు మాజీ సర్పంచ్ కామిరెడ్డి రామన్న, సర్పంచ్‌లు కొల్లు రాంబాబు, సత్యనారాయణ, రామకృష్ణ, తెలుగు యువత అధ్యక్షులు కర్రి నాయుడు, మండల ఉపాధ్యక్షులు కొల్లు గోవింద పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని పాండ్రంగి గ్రామంలో పల్లెపండుగలో భాగంగా శుక్రవారం రూ.15లక్షలతో సిసిరోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు కూటమి నేతలు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఒకటో వార్డు సభ్యులు మహంతి అప్పలరమణ (శ్రీనివాస్), మాజీ సర్పంచ్ పల్లి మహేష్, మాజీ ఎంపిటిసిలు పి.వెంకటరావు, బి సంతోష్, కొసరి అప్పలనాయుడు, బర్నాల శ్రీనివాసరావు, పిన్నింటి రమణ, పిన్నింటి సారథి, వెన్ని బంగారు నాయుడు, పాండ్రంగి రాజు, పల్లి శంకర్, బూర్లె సత్యం, నీలంశెట్టి చిన్నయ్య, బత్తిన పెంటయ్య, కె.మాధవ్, పల్లంటి పాపారావు పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి

తహశీల్దార్ నరసింహమూర్తి

ప్రజాశక్తి -నక్కపల్లి:వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకే గ్రామ సభలను నిర్వహిస్తున్నామని తహసిల్దార్ నరసింహమూర్తి అన్నారు. మండలంలోని శుక్రవారం చందనాడ గ్రామంలో ఏపీఐఐసీ అధికారులతో కలిసి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం సేకరించిన భూములకు సంబంధించి నిర్వాసితుల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. నిర్వాసితుల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే కలెక్టర్‌కు తెలిపి సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. నిర్వాసితులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులు ప్రకటించిన కటాఫ్ తేదీ పై నిర్వాసితులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2010 లో భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేశారని, అప్పటి తేదీని కటాఫ్ గా నిర్ణయిస్తే నిర్వాసితులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. పరిహారం, ప్యాకేజీ పూర్తిస్థాయిలో చెల్లించిన తర్వాత పరిశ్రమల ఏర్పాటుకు భూములు స్వాధీనం చేసుకునే నాటిని కటాఫ్ గా పరిగణనలోకి తీసుకొని అప్పటికి 18 సంవత్సరాల నిండిన ప్రతి

మాట్లాడుతున్న తహసిల్దార్ నరసింహమూర్తి

ఒక్కరికి 15 లక్షలు, ఇల్లులు కోల్పోతున్న కుటుంబంలో 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికి 25 లక్షల ప్యాకేజీ చెల్లించాలని, జిరాయితి, డి ఫారం, సాగు భూములకు, గుల్లబట్టిల స్థలం కు,మొక్కలకు, ఇళ్లకు సంబంధించి పెండింగ్ పేమెంట్లు చెల్లించాలని కోరుతూ స్థానిక నాయకులతో కలిసి నిర్వాసితులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తళ్ల భార్గవ్, ఎంపీటీసీ సభ్యులు గంటా తిరుపతిరావు, బబ్జి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి -కొత్తకోట:ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, లేదంటే కేసులు నమోదు చేస్తామని కొత్తకోట ఎస్సై ఎం.శ్రీనివాస్ స్పష్టం చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఆటో డ్రైవర్లతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తకోట మెయిన్ రోడ్డు, నాయుడుపాలెం వెళ్లే దారిలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని సీరియల్ ప్రకారం ఒక ఆటో మాత్రమే పెట్టుకోవాలని సూచించారు. రికార్డులతో పాటు యూనిఫామ్ ఉండాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, మద్యం తాగి డ్రైవ్ చేసిన వారిపై కేసు నమోదు చేయడంతోపాటు శిక్ష ఉంటుందన్నారు.గంజాయి, వంటి వాటికీ వెళ్ళి తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు..ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువగా హెల్మెట్ లేకపోవడంతో తలకు గాయాలు కావడంతో చనిపోతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, లేకపోతే అపరాధ రుసుము విధిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిబ్బంది జల్లు బాబు, బెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవం సందర్భంగా ..

విద్యార్థులకు ప్రతిభా పోటీలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా బాలల ప్రతిభా పాటవ పోటీలను నిర్వహిస్తామని పిఆర్‌టియు అధ్యక్షులు డి.గోపీనాథ్ శుక్రవారం తెలిపారు.శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు చేతుల మీదుగా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లా స్థాయి బాలల ప్రతిభా పాటవ పోటీలు స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు.నవంబర్ 14న స్థానిక సిటీ క్లబ్ ఆవరణలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. విద్యార్థులు ఎంట్రీ ఫారాలను ఈనెల 26వ తేదీ లోగా మునిసిపల్ ఆఫీస్ పక్కన గల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో అందజేయాలని అన్నారు. ఈనెల 28న చిత్రలేఖనం, 29న దేశభక్తి గీతాలు (జూనియర్స్) 30న దేశభక్తి గీతాలు (సీనియర్స్) , నవంబర్ 2న పద్య పఠనం (సబ్ జూనియర్స్ 1,2,3) నవంబర్ 4న పద్య పఠనం (జూనియర్స్ 4,5,6,7), 6న న (సీనియర్స్ 8,9,10), 6న వక్తృత్వం (జూనియర్స్), 7న వక్తృత్వం (సీనియర్స్), 8న వ్యాసరచన (జూనియర్స్), 8న

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ అయ్యన్న

వ్యాసరచన (సీనియర్స్), 9న క్విజ్, 11న మట్టితో కళాకృతులు, 12న కాగితంతో కళాకృతం, 13న వేషధారణ, 13న జానపద నృత్యాలు పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కమిటీ చైర్మన్ బాబీ మాస్టారు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ వరహాలనాయుడు, రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మెస్ ప్రసాద్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కురచ రమణ, రాష్ట్ర కౌన్సిలర్ అల్లప్పారావు, అప్పారావు, మురళి పాల్గొన్నారు.

గ్రామసభల్లో భూ సమస్యలపై వినతులు

ప్రజాశక్తి- సబ్బవరం:మండలంలోని పైడివాడ గ్రామంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ గ్రామసభలో భూ రీ సర్వేలో సమస్యలపై 85 అర్జీలు అందినట్లు స్థానిక తహసీల్దార్ బి.చిన్నికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భూ రీ సర్వేలో విస్తీర్ణంలో తప్పులు సరిచేయాలని 58 మంది, పేర్లు, సర్వే నంబర్లు సరిచేయాలని 27 మంది అర్జీలు పెట్టుకున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో రీ సర్వే డిటి గణేష్, మండల సర్వేయర్ అప్పారావు, సర్పంచ్ వడ్డాది అప్పలరాజు, ఎంపిటిసి శీరం అప్పలరాజు, మాజీ సర్పంచ్ దాసరి వెంకటరమణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని కొత్తపల్లిలో జరిగిన గ్రామసభలో 9 మంది భూ సమస్యలపై అర్జీలు అందించారు. ఈ సందర్భంగా తహశీల్దారు శ్రీనివాసరావు మాట్లాడుతూ రీసర్వేలో భూమికి సంబంధించి తేడాలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటి కుమారస్వామి, సీనియర్ అసిస్టెంట్ భాస్కరరావు, ఆర్ఐ రమేష్, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

రాంబిల్లి : మండలంలోని కట్టుబోలు గ్రామంలో తహశీల్దారు ఎ.శ్రీనివాసరావు అధ్యక్షతన గ్రామసభ జరిగింది. రైతుల నుండి భూముల్లో హెచ్చు తగ్గులు సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎ.బాబురావు, ఉప సర్పంచ్ వి.నూకి నాయుడు, ఎంఆర్ఐ రవి, వీఆర్వో సన్యాసి నాయుడు, సర్వేయర్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

బుచ్చయ్య పేట:రీసర్వేపై నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని బుచ్చియ్యపేట తహశీల్దార్ ఎంవీ లక్ష్మి కోరారు. శుక్రవారం చినమదిన గ్రామంలో రెవెన్యూ సమస్యలపై గ్రామసభ నిర్వహించారు. రైతుల నుంచి పలు సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు.గత ప్రభుత్వంలో చేపట్టిన భూ సర్వేలో తప్పులను, రెవెన్యూ రికార్డులను సవరించేందుకు ఈ గ్రామ సభలను నిర్వహిస్తున్నామన్నారు. సర్వే పూర్తయిన అన్ని గ్రామాలలోనూ గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు.

వెలవెలబోయిన సభ

కొత్తకోట:రావికమతం మండలం గుమ్మలపాడు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సు వెలవెల పోయింది. మండలంలో రీ సర్వే జరిగిన గ్రామాలలో తప్పులు సవరణకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా గుమ్మలపాడు లో ఏర్పాటుచేసిన గ్రామసభకు కేవలం 11 మంది మాత్రమే హాజరై తప్పులు సవరించాలని దరఖాస్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటరమణ ఎంఆర్ఐ సతీష్, సర్పంచ్ సన్యాసినాయుడు తదితరులు పాల్గొ న్నారు.

నక్కపల్లి:రీ సర్వే పూర్తయిన గ్రామల్లో నిర్వహిస్తున్న గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిటి అన్నాజీరావు సూచించారు. మండలంలోని శుక్రవారం సిహెచ్‌బి అగ్రహారంలో గ్రామసభ నిర్వహించారు. రీ సర్వేలో తలెత్తిన సమస్యలపై రైతుల నుండి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు. భూ సమస్యలు సత్వర పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నక్కపల్లిలో వినతులు స్వీకరిస్తున్న అధికారులు

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి

- తరచూ ప్రమాదాలపై ఆందోళన

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం జెడ్. బెన్నవరం శివారు కిత్తంపేట గ్రామానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ కొమనాపల్లి దుర్గాప్రసాద్ (28) విద్యుత్ షాక్ గురై శుక్రవారం మరణించారు. దుర్గా ప్రసాద్ గత కొంత కాలంగా ప్రైవేట్ ఎలక్ట్రిషన్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇదే గ్రామానికి చెందిన సీతిని రామారావు ఇంటిలో విద్యుత్ సరఫరా కు సంబంధించి మరమ్మతులు కోసం సరఫరా నిలిపివేయాల్సి వచ్చింది. గ్రామానికి సరఫరా నిలిపడానికి దొండపూడిలో ఏర్పాటు చేసిన ఏబీ స్విచ్ వద్దకు వెళ్లాడు. స్విచ్ ఆఫ్ చేసే ప్రయత్నంలో విద్యుత్ షాక్ కు గురయ్యాడు. దీంతో సంఘటనా స్థలంలో పడిపోయాడు. గమనించిన సగరపు సాయికుమార్ బాధితుని తల్లిదండ్రులకు సమాచారం అందజేశారు. బంధువులు దుర్గ ప్రసాద్ ను కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తల్లి కాసమ్మ కొత్తకోట పోలీసు లకు ఫిర్యాదు చేసింది. మృతుడికి తల్లి, భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. కుటుంబ దిక్కును కోల్పోడంతో కన్నీరు మున్నీరు అవుతున్నారు....

దుర్గాప్రసాద్ (ఫైల్)

తరచూ ప్రమాదాలు

రావికమతం మండలంలో ఇటీవల కాలం లో ప్రైవేట్ ఎలక్ట్రిషి యన్ లు విద్యుత్ షాక్ గురై చనిపోవడం, లేదా ప్రమాదాల కు గురి కావడం సర్వ సాధారణంగా మారింది. మండలంలో అప్పలమ్మపాలెం గ్రామానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ శనివాడ సంతోష్ గత నాలుగు నెలల క్రితం కానాడ గామానికి నిలిచిపోయిన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం విద్యుత్ స్తంభం ఎక్కి షాక్ కు గురై మరణించారు. తాజాగా దుర్గా ప్రసాద్ మరణం. గృహ వ్యాపార వాణిజ్య పరిశ్రమ లకు సరఫరాలో అంతరాయం పునరుద్ధం చేందుకు విద్యుత్ శాఖ సచివాలయానికి ప్రత్యేకంగా అసిస్టెంట్ లైన్ మెన్‌లను నియమించారు. ప్రైవేటు ఎలక్ట్రిషన్‌లు లైన్ సరఫరాలో అంతరాయం కు ఎందుకు వినియోగిస్తున్నారో అర్థం కాలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఎమ్మెల్యే రాజు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -రోలుగుంట:చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు జన్మదిన వేడుకలను శుక్రవారం జేపి.అగ్రహారం మాజీ సర్పంచ్ రొంగల రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

స్వీట్లు ఇస్తున్న మాజీ సర్పంచ్

పూడికతీత పనులు చేయిస్తున్న సర్పంచ్

కాలువల్లో పూడికతీత పనులు

ప్రజాశక్తి -గొలుగొండ: మండలంలోని సీహెచ్ నాగాపురంలో శుక్రవారం కాలువల్లో పూడికతీత పనులను చేపట్టారు. పంచాయతీలోని అన్ని వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పనులను సర్పంచ్ యలమంచిలి రఘురామచంద్రరావు పర్యవేక్షించారు.

డ్రైడేపై అవగాహన

ప్రజాశక్తి - అనంతగిరి:మండలంలోని చిలకలగెడ్డ పంచాయతీలో శుక్రవారం డ్రై డేపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి నీలవేణి మాట్లాడుతూ, అరకు ప్రధాన రహదారిని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుమార్, సెక్రటరీ. లావణ్య, పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు సమస్యను చెబుతున్న గోవిందరావు

పిత్రిగెడ్డ గ్రామాన్ని సందర్శించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రోలుగుంట:రోలుగుంట మండలం అర్ల పంచాయతీ కొండశిఖర గ్రామమైన పిత్రిగెడ్డ గ్రామాన్ని నర్సీపట్నం ఆర్డీవో వి.వి.రమణ శుక్రవారం సందర్శించారు. నాలుగు కిలో మీటర్లు ద్విచక్ర వాహనంపై అక్కడ నుంచి రెండు కిలో మీటర్లు కాలినడకన నడిచి గ్రామానికి చేరుకున్నారు. ఇటీవల బాలింత, తన బిడ్డను డోలిమోతల ద్వారా ఆసుపత్రికి తరలించిన విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాన్ని సందర్శించారు. కిల్లో దేవి ఇంటి దగ్గర డెలివరీ అవ్వడం జరిగింది. బాలింత ఆరోగ్యం బాగో లేక పోవడంతో హుటాహుటిన బుచ్చింపేట ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు స్థానిక ఎఎన్ఎంకి ఫోన్ ద్వారా తెలియపరిచారు. ఎఎన్ఎం బుచ్చింపేట పిహెచ్‌సికి తీసుకు రావాలని చెప్పారు. దీంతో కిల్లో రాజు తన తమ్ముడు కిల్లో రమేష్‌లు కలిసి అర్ల వరకు డోలి కట్టుకొని మూసుకొని తీసుకెళ్లడం జరిగిందని బాధితులు ఆర్డీవోకు తెలియజేశారు. అనంతరం బుచ్చింపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి కిల్లో రమేష్‌ను విచారించడం జరిగింది. తమకు రోడ్డు సక్రమంగా లేకపోవడంతో డోలి కట్టుకొని రావాల్సి వచ్చిందని చెప్పారు. ఈ విషయం జిల్లా ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్తామని ఆర్డీవో తెలియపరిచారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శంకరరావు, ఆర్ఐ రామ్మూర్తి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోవిందరావు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

పిడుగుపాటుకు తీవ్రనష్టం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని డిఎల్ పురం గ్రామంలో కొక్కెర్లపాటి నాగరాజు ఇంటిపై గురువారం కురిసిన వర్షానికి పిడుగుపడింది. దీంతో పిడుగుపాటుకు శ్లాబ్ ఇల్లు పాక్షికంగా దెబ్బతినగా, ఇంట్లో వున్న అనేక ఎలక్ట్రికల్ సామగ్రి ధ్వంసమైనట్లు బాధిత కుటుంబీకులు శుక్రవారం తెలిపారు. విద్యుత్ మీటర్, మోటారు, ఫ్యాన్లు, లైట్లు తో పాటు ప్రహరీ గోడ కూడా పాక తోపాటు ప్రహరీ గోడ కూడా పాక్షికంగా దెబ్బతిందని సుమారుగా లక్ష రూపాయలు ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎంపిడిఒ మేరీ రోజ్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ మండల అభివృద్ధి అధికారిగా మేరీరోజ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన డేవిడ్ రాజు సాధారణ బదిలీల్లో భాగంగా

అల్లూరి జిల్లా పాడేరుకు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలో మండల అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించిన మేరీరోజ్ గొలుగొండలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలతో కృషి చేస్తానని తెలిపారు.

ఘనంగా వేణుగోపాల్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని లింగంపేట గ్రామంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మరిసా వెంకటరమణ, మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడుల ఆధ్వర్యంలో మాజీ జడ్పిటిసి చిటికల తారక వేణుగోపాల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఏఎల్ పురం గ్రామంలో కార్పెంటర్స్, టిడిపి సీనియర్ నాయకులు బొడ్డు జమీలు గాడి అప్పలనాయుడు కార్యకర్తలు ఆధ్వర్యంలో వేణుగోపాల్ జన్మదిన వేడుకలు జరిగాయి.

విద్యుత్ భారాలపై సిపిఎం భగ్గు

-ఇంధన సర్దుబాటు, ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని ఆందోళనలు

దేవరాపల్లిలో నినాదాలు చేస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

ఇంధన సర్దుబాటు, ట్రూ అప్ ఛార్జీల పేరుతో భారాలు మోపడాన్ని నిరసిస్తూ, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యాన శుక్రవారం అచ్యుతాపురం సబ్ స్టేషన్ ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.రాము, సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, కె.సదాశివరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీలు పెంపుపై బాదుడే బాదుడు అంటూ టిడిపి నేతలు చేసిన ప్రచారం మర్చిపోయారా? అప్పుడు విమర్శించిన నేతలు నేడు అధికారంలోకి వచ్చిన తరువాత అదే పద్ధతిలో విద్యుత్ చార్జీలు పెంచుతారా? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.కనుమ నాయుడు, కె సోమునాయుడు, బుద్ధ రంగారావు, ఆర్.లక్ష్మి, ఆర్.దేవుళ్ళు, రమణ తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ మండలంలోని ఎ.కోడూరు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రొంగలి ముత్యాల నాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన టిడిపి కూటమి, నేడు అధికారంలోకి వచ్చి వాటిని బిగించాలని కేబినెట్‌లో తీర్మానం చేయడం దారుణమన్నారు. ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి వనుం సూర్యనారాయణ, సూరెడ్డి రామన్న, సూరెడ్డి గంగనాయుడు తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : కోడపల్లి గిరిజన గ్రామంలో సిపిఎం ఆధ్వర్యాన గిరిజనులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బిటి.దొర మాట్లాడుతూ విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై మోగుతున్న రూ.20వేల కోట్ల భారాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జర్త ఈశ్వరరావు, బుచ్చిబాబు, గిరిజనులు పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్: ప్రజలపై విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద బొడ్డేపల్లి ఏపీఈపీడీసీఎల్ డివిజనల్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. స్మార్ట్ మీటర్ల బిగింపు విరమించుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం డిఇ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ, బిజెపి తీసుకొచ్చిన నూతన విద్యుత్ చట్టంలో భాగంగా స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారని విమర్శించారు.ఎన్నికల ముందు టిడిపి, జనసేన పార్టీలు గతంలో విద్యుత్ చార్జీల పై చేసిన మాటలు, విమర్శలు అధికారం చేపట్టిన తరువాత మర్చిపోయారా లేక మోడి ఆదేశాలకు మోకాళ్ళడ్డుతున్నారా తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకురాలు సూర్యప్రభ, ఈరెల్లి చిరంజీవి, టి. ఈశ్వరరావు, శివ, అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గీతాకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మధార : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ప్రజలపై ఛార్జీల భారం వేయడం కూటమి ప్రభుత్వానికి తగదని, ట్రూఅప్, ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో పెంచిన రూ. 8114 కోట్ల విద్యుత్ భారాన్ని తక్షణమే రద్దుచేయాలని, లేకుంటే ప్రజా ఉద్యమం తప్పదని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు హెచ్చరించారు. సిపిఎం రాష్ట్రకమిటీ పిలుపుమేరకు శుక్రవారం గురుద్వారాలోని ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం ఛార్జీలను పెంచినప్పుడు బాదుడేబాదుడు అంటూ గొంతు చించుకుని

గాజువాకలో..

గగ్గోలు పెట్టిన టిడిపి, జనసేన, బిజెపి నేతలు, ఈ ఏడాది రూ.8,114కోట్లు, వచ్చేఏడాది రూ.11,700కోట్లు విద్యుత్‌భారాలను వేయాలనుకోవడం దుర్మార్గమ న్నారు. తాము అధికారంలోకి వస్తే ఒక్క రుపాయి కూడా విద్యుత్ ఛార్జీలను పెంచబోమని మాటిచ్చి, ఇపుడే వేలకోట్ల భారం వేయాలనుకోవడం దుర్మార్గమని విమర్శించారు. మాది మంచి ప్రభుత్వమని వంద రోజుల సంబరాలు చేసుకున్న కూటమి ప్రభుత్వం, ఇంతలోనే ఛార్జీల భారం మోపడం అన్యాయమన్నారు.. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు ఆర్‌కెఎస్‌వి కుమార్ మాట్లాడుతూ, మోడీ తెచ్చిన విద్యుత్ సంస్కరణల చట్టానికి చంద్రబాబు, పవన్‌కల్యాణ్ అనుకూలమా? వ్యతిరేకమా? ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎప్పుడో 2021-22లో వాడిన విద్యుత్ కు ఇప్పుడు భారాలు వేసి, గృహవినియోగదారులే కాకుండా వ్యాపారం, చిరుపరిశ్రమలపై పెద్దభారం మోపడంపై మండిపడ్డారు లోకేష్‌బాబు పాదయాత్ర సందర్భంగా స్మార్ట్ మీటర్లుకు తాము వ్యతిరేకమని, ఎక్కడైనా స్మార్ట్ మీటర్లు బిగిస్తే బద్దలు కొట్టండి అని ప్రజలకు పిలుపు నిచ్చారని, ఇపుడు అదే పనిని కూటమి ప్రభుత్వం చేస్తే ఏం చేయాలని ప్రశ్నించారు. విద్యుత్ భారాలుకు వ్యతిరేకంగా వచ్చేనెల 8 నుండి 15 వరకు సిపిఎం ప్రజాపోరు కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజలను చైతన్యపరిచి సచివాలయాల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పి మణి, వి.కృష్ణారావు, ఎం.సుబ్బారావు, ఎం.చంటి, యుఎస్ఎన్ రాజు, జి.అప్పలరాజు, పి.వెంకటరావు, చంద్రశేఖర్, ఎం సూరీడు, త్రినాధరావు పాల్గొన్నారు.

కె.కోటపాడులో...

ములగాడ : విద్యుత్ ధరలను తగ్గిస్తామని చెప్పిన కూటమి నేతలు, ఇపుడు వైసిపి బాటలోనే ట్రూఅప్, ఇంధన సర్దుబాటు పేరుతో వినియోగదారులపై వేల కోట్ల విద్యుత్ఛార్జీల భారం వేయడం దుర్మార్గమని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మండిపడ్డారు. శుక్రవారం మల్కాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యాన చేపట్టిన నిరసనలో మాట్లాడుతూ, ట్రూ అప్

కంచరపాలెంలో..

ఛార్జీల విధానమే తప్పు అని, గత వైసిపి పాలనలో చేసిన తప్పులనే, కూటమి ప్రభుత్వం చేస్తే తేడా ఏముందని ప్రశ్నించారు. ఇప్పటికే నిత్యావసరాలు, ఇతర ధరలభారంతో సామాన్యుని జీవితం దుర్భరమైన పరిస్థితుల్లో ఇపుడు వేలకోట్ల విద్యుత్ భారం వేయాలనుకోవడం సిగ్గుచేటన్నారు. వైసిపి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచినప్పుడు బాదుడేబాదుడు అంటూ విమర్శలు గుప్పించిన కూటమి నేతలు, ఇపుడు చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. ఆందోళనలో సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు, నాయకులు ఆర్ లక్ష్మణమూర్తి కె.పెంటారావు, ఎ.సత్యారావు, కార్యకర్తలు ఆర్. నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, జి.నరేష్, ఎస్ వాసు, బి శ్రీను నీలయ్య, ఎం.కృష్ణారావు, ఏసుబాబు, లోకేష్, రాజు ప్రేమ్ పాల్గొన్నారు.



చిట్టివలసలో..

కొత్తనక్కవానిపాలెం సబ్‌స్టేషన్ వద్ద...

విద్యుత్ భారాలకు నిరసనగా కొత్త నక్కవానిపాలెం (శ్రీహరిపురం) విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సిపిఎం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. జోన్ కమిటీ నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, కె.పెంటారావు, పార్టీ కార్యకర్తలు కృష్ణారావు, కోటి, కె.రమణ, గొల్లబాబు, డి.రాజు, కుమార్, ,డి.రాము భీముడు, ఆదినారాయణ, అప్పారావు, లక్ష్మి, శ్యామల, జయలక్ష్మి పాల్గొన్నారు.

గాజువాక :విద్యుత్ ఛార్జీల పెంపు ఆలోచన విరమించుకోవాలని సిపిఎం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో చిన్నగంట్యాడ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఎం జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు మాట్లాడుతూ అధిక ధరలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే, ఇపుడు కరెంటు ఛార్జీలు పెంచడం అన్యాయమన్నారు. నిరసనలో సిపిఎం నేతలు ఎన్.రాజేంద్రప్రసాద్, కె.సంతోషం, కె.కిరీటం, జి లక్ష్మి, గణేష్ గొల్ల అప్పారావు పాల్గొన్నారు.

మాధవధార : విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని నిరసిస్తూ సిపిఎం కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో మాధవధార అంబేద్కర్ కాలనీ విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అంబేద్కర్ కాలనీలో ప్రదర్శన నిర్వహించారు. సిపిఎంజోన్ కమిటీ సభ్యులు శ్రావణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో జోన్ కార్యదర్శి బొట్టా. ఈశ్వరమ్మ, నాయకులు జిఎన్.మూర్తి, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి. పద్మ, ఎం.ఈశ్వరరావు, బి. సింహాచలం, ఓ.విజయ, తెలుగు రమణ, ఎస్. రామ్‌గోపాల్, కె.సత్యనారాయణ, ఆర్.భవాని, కె.పార్వతి, కె.జనార్దనమ్మ, నరసింగరావు పాపారావు, గోపాలకృష్ణ, బి.టి.స్వామి పాల్గొన్నారు.

తగరపువలస :ట్రూ ఆఫ్ ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో చిట్టి వలస విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. ఎపిఇపిడిసిఎల్ ఎఇఇ బి.రవికి వినతి పత్రం అందజేశారు. పార్టీ జోన్ కమిటీ కార్యదర్శి ఆర్‌ఎస్‌ఎన్ మూర్తి, రవ్వ నరసింగరావు, కె నాగరాణి, ఎస్ అప్పలనాయుడు, పి సూర్య నారాయణ, కొత్తయ్య రెడ్డి, అప్పారావు, చిన్నారావు, నీలాతి రాము పాల్గొన్నారు.

పెందుర్తి : విద్యుత్ ఇంధనపు సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెందుర్తి జోన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జోన్ కార్యదర్శి బి.రమణి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై భారాలు వేయటమే పనిగా పెట్టుకుందని విమర్శించారు.విద్యుత్ ట్రూఅప్, ఇంధన ఛార్జీల పెంపు నిర్ణయాన్ని విరమించుకోకుంటే ప్రజాఉద్యమం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో అప్పలనాయుడు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో..

పెందుర్తిలో...